1 St Year Happy Work Anniversary.


షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 3 సంచిక : 64 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 07 మార్చి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 64 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Saturday 07 February 2026 PAGES : 8 PRICE : 3/-

# ఏపీలో 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం



90 రోజుల్లోగా చర్యలు చేపడతామన్న సీఎం చంద్రబాబు
13 నుంచి 16 ఏళ్ల వయసు వారిపై
ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని వెల్లడి
జాతీయ స్థాయిలోనూ పాలసీ తేవాలని కోరిన టీడీపీ

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 06)**

సోషల్ మీడియా వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 13 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడకుండా నిషేధం విధిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. శుక్రవారం అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై మాట్లాడుతూ ఆయన ఈ కీలక విషయాన్ని వెల్లడించారు. రాబోయే 90 రోజుల్లోగా దీనికి సంబంధించి కఠినమైన చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. ఇక 13 నుంచి 16 ఏళ్ల వయసున్న పిల్లల విషయంలో ఎటువంటి ఆంక్షలు విధించాలనే దానిపై ప్రభుత్వం చర్చిస్తోందని చంద్రబాబు తెలిపారు. దీనిపై అందరితో చర్చించి, ఏకాభిప్రాయం కుదిరిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. యాదృచ్ఛికంగా, కర్ణాటకలోనూ 16 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియాను నిషేధిస్తున్నట్లు ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్య ఇదే రోజు ప్రకటించడం గమనార్హం. పాఠశాల విద్యార్థులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేలా చట్టం తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని గత నెలలో హోంమంత్రి వంగలపూడి అనిత అసెంబ్లీకి తెలిపారు. దీనిపై మంత్రివర్గ ఉపసంఘం ఇప్పటికే రెండుసార్లు భేటీ అయ్యి, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను పరిశీలించింది. సోషల్ మీడియా మితిమీరిన వినియోగం వల్ల పిల్లల ఏకాగ్రత దెబ్బతింటోందని, వారి చదువుపై తీవ్ర ప్రభావం పడుతోందని ఐటీ మంత్రి నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి అంతర్జాతీయ విధానాలను పరిశీలించేందుకు మెటా, గూగుల్, ఎక్స్ వంటి దిగ్గజ సంస్థలతో చర్చలు జరపనున్నట్లు లోకేష్ గతంలోనే తెలిపారు. ▶మిగతా 2లో

## సీఎం, డిప్యూటీ సీఎం వంటి స్థానాల్లో ఉన్నవారు బాధ్యతాయుతంగా ఉండాలి: రోజా

- రాజకీయ లబ్ది కోస దేవుడిని వాడుకోవడ సరికాదన రోజా
- కూటమి నేతలు పుణక్షేత్రాల పతిష్టను దిగజారుతునారని మడిపాటు
- హామీలు నేరవేరలేకపోతే రాజీనామా చేసి ఇటో కూరోవాలని హితవు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 06)**

ఏపీలోని కూటమి పభుతపై వైసీపీ నేత, మాజీ మతి ఆరే రోజా తీవసాయిలో విమరలు గుపిచారు. పశిమగోదావరి జిలా భీమవరలో ఆమె మీడియాతో మాటాడుతూ... రాజకీయ లబి కోస దేవుడిని, ఆలయాల పతిషను వాడుకోవడ తగదని హితవు పలికారు. తిరుమల లడూ పసాద విషయలో వసున ఆరోపణలు అసతమని, భకుల మనోభావాలను దెబతీసేలా పభుత వవహరిసోదని మడిపడారు.రాజకీయ చేయడానికి వేరే అశాలు లేకనే దేవుడిని, ఆలయాలను వివాదాలోకి ▶మిగతా 2లో

## విపక్షం లేకున్నా ఐదు కోట్ల ప్రజల కోసమే చర్చలు సీఎం చంద్రబాబు

15 రోజుల పాటు అసెంబ్లీలో చర్చలు జరిపినట్టు చంద్రబాబు వెల్లడి
గత పాలకుల విధ్వంసం నుంచి ఏపీ పునర్నిర్మాణం జరుగుతోందని ఉద్ఘాటన
సభలో లేకుండా పారిపోయిన పార్టీ

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 06)**

గడచిన పదిహేను రోజులుగా ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ వేదికగా కేవలం చట్టాలు చేయడం మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా అర్థవంతమైన చర్చలు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల ముగింపు సందర్భంగా సభలో ఆయన ప్రసంగిస్తూ.. ప్రత్యర్థి పార్టీ సభకు గైర్హాజరై ప్రజా సమస్యలను గాలికొదిలేసినప్పటికీ, తాము మాత్రం ప్రజల ఆకాంక్షలే అజెండాగా ముందుకు సాగామని తెలిపారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. రాష్ట్ర విభజన కష్టాలకు తోడు, గత పాలకుల విధ్వంస పాలన ▶మిగతా 2లో

## ఇజ్రాయెల్ 'అణు' గుండెకాయపై ఇరాన్ గురి..

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 06)**

ఇజ్రాయెల్ ఒక్క అణు రియాక్టర్ కోసం గతంలో అమెరికానే మోసం చేసింది. అది దాని అణు కార్యక్రమానికి గుండెకాయ వంటిది. అగ్రరాజ్యం కన్నుగప్పి ఫ్రాన్స్ సాయంతో నిర్మించిన ఈ అణుకేంద్రం ఇప్పుడు ఇరాన్ గురిలోకి వచ్చింది. ఇజ్రాయెల్ ఏర్పడిన తర్వాత పొరుగు దేశాలు వరుసగా దానితో యుద్ధాలకు దిగాయి. అమెరికా సాయంతో.. వాటిని ఓడించినా.. ఎప్పటికైనా తన ఉనికికి ముప్పు తప్పదని గ్రహించింది. దీంతో నాటి ప్రధాని డేవిడ్ బెన్ గురియన్ తమ దేశాన్ని అణుశక్తిగా మార్చాలనే నిర్ణయానికి వచ్చారు. దేశంలోని నెగెవ్ ఏడారిలో యురేనియం నిల్వల కోసం గాలించినా ఎక్కడా దొరకలేదు. 1950ల్లో ఇజ్రాయెల్ అటామిక్ కమిషన్‌ను ఏర్పాటుచేశారు. 1956 సూయజ్ కాలువ సంక్షోభం ▶మిగతా 2లో



## ఈ నెలాఖరు నాటికి నక్సలిజం పీడ విరగడవుతుంది: అమిత్ షా

- దేశాన్ని నక్సలిజం రహితంగా మార్చే ప్రక్రియ తుది దశకు చేరుకుందన్న అమిత్ షా
- సీఆర్‌పీఎఫ్, కోబ్రా బెటాలియన్లపై ప్రశంసలు
- ఆయుధాలు పట్టే వారికి ఆయుధాలతోనే సమాధానం ఇస్తామని హెచ్చరిక



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 06)**

దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మరోసారి స్పష్టం చేశారు. ఒడిశాలోని కటక్‌లో జరిగిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) 57వ రైజింగ్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ మార్చి నెలాఖరు నాటికి భారతదేశం మావోయిజం నుంచి పూర్తి విముక్తి పొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలోనే నిర్ణయించుకున్న లక్ష్యం ప్రకారం, దేశాన్ని నక్సలిజం రహితంగా మార్చే ప్రక్రియ తుది దశకు చేరుకుందని ఆయన వివరించారు. ముఖ్యంగా ఒకప్పుడు మావోయిస్టులు ▶మిగతా 2లో

## బొత్సకు మళ్లీ అస్వస్థత... పరిస్థితి గమనించి సూచన చేసిన పయ్యావుల

శాసనమండలిలో ప్రసంగిస్తుండగా బొత్సకు అస్వస్థత
విషయం గమనించి విశ్రాంతి తీసుకోవాలన్న మంత్రి పయ్యావుల



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 06)**

వైసీపీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. శాసనమండలిలో జరుగుతున్న చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతుండగా అస్వస్థతకు లోనయ్యారు. సభలో ప్రసంగిస్తున్న సమయంలో బొత్స తీవ్రంగా ఇబ్బంది ▶మిగతా 2లో

## వైసీపీ సభ్యులపై అసహనం వ్యక్తం చేసిన శాసనమండలి చైర్మన్

గీతం యూనివర్సిటీ భూములపై వాయిదా తీర్మానం ఇచ్చిన వైసీపీ



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 06)**

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఈ ఉదయం ప్రారంభం కాగానే గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. గీతం యూనివర్సిటీకి సంబంధించి సుమారు రూ. 5 వేల కోట్ల భూ దోపిడీ జరిగిందని, దీనిపై తక్షణమే చర్చించాలని కోరుతూ వైసీపీ సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని మండలి చైర్మన్ మోషేన్ రాజు తిరస్కరించారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన వైసీపీ సభ్యులు ప్లకార్డులతో పోడియం వద్దకు చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సభను అడ్డుకున్నారు. వైసీపీ ఎమ్మెల్సీల తీరుపై చైర్మన్ మోషేన్ రాజు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "ప్రతిరోజూ సభను ▶మిగతా 2లో


## 'చనిపోయిన' ఓటర్లను మీ ముందు నిలబెడతా: ఈసీపై మమత ఫైర్



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 06)**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోల్‌కతాలో ధర్నా చేపట్టారు. భాజపా, ఎన్నికల సంఘం కుమ్మక్కై నిర్వహిస్తోన్న నిశ్శబ్ద రిగ్గింగ్ ఈ సమగ్ర సవరణ అని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీని ఓడించాలనే కుట్రతోనే బెంగాల్లో హడావిడిగా సర్ ప్రక్రియ చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బతికి ఉన్న అనేక మంది ఓటర్లను సవరించిన ఓటర్ల జాబితాలో చనిపోయినట్లుగా తప్పుడుగా ప్రకటించారని మమత అన్నారు. చనిపోయినట్లు ఈసీ ప్రకటించిన వారిని తీసుకు వచ్చి ఎన్నికల కమిషన్ అధికారుల ముందు నిలబెడతానన్నారు. ఓటరు జాబితా నుంచి బెంగాలీ ఓటర్లను తొలగించడానికి భాజపా ఎన్నికల కమిషన్‌ను పావులా ▶మిగతా 2లో

## వెలుగులోకి మరిన్ని ఎప్‌స్టీన్ ఫైళ్లు..ట్రంప్‌పై సంచలన ఆరోపణలు




**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 06)**

ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించిన మరిన్ని ఫైళ్లను అమెరికా న్యాయశాఖ తాజాగా విడుదల చేసింది. వీటిల్లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆధారాలు ఉన్న పత్రాలు బయటకు వచ్చాయి. తాను మైనర్‌గా ఉన్నప్పుడు ట్రంప్ తనను లైంగికంగా వేధించినట్లు ఓ మహిళ 2019లో ఎఫ్‌బీఐ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించినట్లు తెలుస్తోంది. తాను 13 నుంచి 15 ఏళ్ల మధ్యలో ఉన్న సమయంలో ఎప్‌స్టీన్ తనను ట్రంప్‌నకు పరిచయం చేసినట్లు ▶మిగతా 2లో

## బ్లూస్పారో.. అంతరిక్షం అంచు నుంచి దూసుకొచ్చి.. ఖమేనీని టార్గెట్ చేసి..

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 06)**

ఇజ్రాయెల్-అమెరికా దాడుల్లో తమ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీని కోల్పోవడంతో ఇరాన్ ప్రతిదాడులు చేస్తోంది. దాంతో పశ్చిమాసియా రణరంగంలా మారింది. ఖమేనీని అంతం చేయడానికి ఇజ్రాయెల్ బ్లూ స్పారోను ఉపయోగించిందని తెలుస్తోంది. ఫైటర్‌జెట్ నుంచి ప్రయోగించే ఈ బాలిస్టిక్ క్షిపణిని.. మిస్సైల్ ఫ్రమ్ స్పేస్‌గా అభివర్ణిస్తుంటారు. ఇజ్రాయెల్ అభివృద్ధి చేసిన ఈ బ్లూస్పారో.. ▶మిగతా 2లో



## ఏపీలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను ప్రోత్సహిస్తాం

అయోధ్యలో ?35 కోట్లతో స్థలం కొనుగోలు చేసిన అమితాబ్
లైకుల కోసం లైఫ్ రిస్క్ చేయొద్దు: సీపీ సజ్జనార్



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 06)**

రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని ఏపీ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

2

# ఏపీలో 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

మహిళలు, పిల్లలకు సోషల్ మీడియాను సురక్షితమైన వేదికగా మార్చడమే తమ లక్ష్యమన్నారు. మరోవైపు, వయసు ఆధారంగా సోషల్ మీడియా నియంత్రణపై జాతీయ విధానం తేవాలని కోరుతూ టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఇటీవల కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌కు వినతిపత్రం సమర్పించారు.

## విపక్షం లేకున్నా ఐదు కోట్ల ప్రజల కోసమే చర్చలు సీఎం చంద్రబాబు

వల్ల తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఇప్పుడు ఇటుక ఇటుక పేర్చి పునర్నిర్మాణం చేసుకోవాల్సి వస్తోందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పక్షాలన్నీ పూర్తి సఖ్యతతో ఉన్నాయని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారంతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని వివరించారు. గత ఎన్నికల్లో కూటమి నిలబెట్టిన అభ్యర్థుల్లో 94 శాతం మందిని ప్రజలు గెలిపించారని, ఇది తమపై జనం పెట్టుకున్న నమ్మకానికి నిదర్శనమని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.3.32 లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, అభివృద్ధి, సంక్షేమాలను సమన్వయం చేస్తున్నామన్నారు.ప్రతిపక్షం తీరుపై సీఎం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తామని చెప్పడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రజలు ఓట్లు వేస్తేనే అధికారం లేదా ప్రతిపక్ష హోదా వస్తాయని హితవు పలికారు. బాధ్యత గల పార్టీగా సభకు వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడకుండా తప్పించుకు తిరుగుతున్నారని విమర్శి ంచారు. గడచిన 20 నెలల పాలనలో ఎన్నో కష్టాలను అధిగమించామని, ఆర్థిక ఇబ్బ ందులు ఉన్నప్పటికీ 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేసి సూపర్ హిట్ చేశామని సగర్వంగా ప్రకటించారు. రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు, విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కేంద్ర నిధులను, పథకాలను నిర్వీర్యం చేసిందని చంద్రబాబు ధ్వజమెత్తారు. 92 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 85 పథకాలు నిధుల మళ్లింపు వల్ల నిర్వీర్యం అయిపోయాయని గణాంకాలతో సహా వివరించారు. ముఖ్యంగా 'జల్ జీవన్ మిషన్' కింద రాష్ట్రానికి రూ.85 వేల కోట్లు రావాల్సి ఉండగా, గత పాలకులు కేవలం రూ.25 వేల కోట్లకే ప్రతిపాదనలు పంపి, చివరకు రూ.2500 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ పథకానికి జీవం పోశామని, ఇంటింటికీ కుళాయి ద్వారా నీరందించేందుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీసుకుంటున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## సీఎం, డిప్యూటీ సీఎం వంటి స్థానాల్లో ఉన్నవారు బాధ్యతాయుతంగా ఉండాలి: రోజా

లాగుతునారని ఆగహ వక చేశారు. తిరుమల, శీశైల, అనవర వటి పసిద పుణక్షేతాల పతిషను కూటమి నేతలు దిగజారుతునారని ఆరోపిచారు. ముఖమతి, డిపూటీ సీఎ, హో మతి వటి ఉనత సానాలో ఉన వారు బాధతాయుతగా మాటాడాలని హితవు పలికారు. శాసనమడలి చైరన్ సానలో ఉన వకి కుల, మత గురిచి మాటాడట అతత విచారకరమని వాఖానిచారు.తిరుమల లడూ వవహారలో తమ వైపు తపు లేదని పభుత భావిసే బహిరగ చరకు రావాలని సవాల్ విసిరారు. ఎనికలు ఎపుడు వచినా పజలు కూటమి పభుతానికి బుది చెపడానికి సిదగా ఉనారని జోస చెపారు. ఎనికలో ఇచిన హామీలను నెరవేరలేకపోతే రాజీనామా చేసి ఇటో కూరోవాలని ఎదేవా చేశారు. మతి అచెనాయుడు అసత పచారాలు చేయడ సరికాదని పేరొనారు.

## ఇజ్రాయెల్ 'అణు' గుండెకాయపై ఇరాన్ గురి..

తర్వాత అమెరికాపై అసంతృప్తితో ఇజ్రాయెల్–ఫ్రాన్స్ దేశాలు దగ్గరయ్యాయి. దీంతో రహస్యంగా భారజల రియాక్టర్‌ను నిర్మించేందుకు పారిస్ అంగీకరించింది. స్వదేశంలో మాత్రం ఈ విషయం ఎవరికీ తెలియకుండా ఉంచింది. కానీ, ఫ్రాన్స్‌లో ప్రభుత్వం మారి చార్లెస్ డిగాల్ అధికారంలోకి వచ్చి ఈ డీల్ గురించి తెలుసుకొని కంగారుపడ్డారు. అప్పటికే రియాక్టర్‌కు సంబంధించిన కీలక టెక్నాలజీ ఇజ్రాయెల్‌కు చేరింది. ఇక డీల్‌ను రద్దు చేస్తే ఫ్రాన్స్ కంపెనీలు దివాలా తీసే ప్రమాదం ఉండటంతో ఆయన ఊరుకుండిపోయారు.ఎట్టకేలకు నెగెవ్ ఎడారిలో 'డిమోనా' అనే ప్రదేశంలో ఓ భారీ రియాక్టర్‌ను ఇజ్రాయెల్ నిర్మించింది. ఐరోపా దేశాల టెక్నాలజీ, బ్లూప్రింట్స్, నిపుణుల సాయంతో దీనిని రూపొందించారు. ఇందులోని భూగర్భ బంకర్లలో అణుబాంబులకు వాడే ప్లుటోనియం ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. ఈ విషయం అతికొద్దిమందికి మాత్రమే

### మొదటి పేజీ తరువాయి

తెలుసు. దీంతో అది అణు విద్యుత్తు ఉత్పత్తి కోసం కాదన్నది సుస్పష్టం. ఆ తర్వాత అమెరికా నిఘా విమానం ఈ భారీ కాంక్రీట్ డోమ్ ఉన్న భవనం ఫొటోలు తీసింది. తొలుత ఇది ఒక టెక్స్‌టైల్ ఫ్యాక్టరీ అని ఇజ్రాయెల్ నమ్మబలికింది. అమెరికా నిఘా సంస్థ సీఐఏ వీటిని విశ్లేషించి ఆ భారీ నిర్మాణాన్ని అణురియాక్టర్‌గా తేల్చింది. ఈ విషయం అప్పటి అమెరికా అధ్యక్షుడు కెనడీ వద్దకు చేరింది. దీంతో తమ అధికారుల 'తనిఖీల'కు అనుమతించాలని ఆయన ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తీసుకొచ్చారు. కానీ, ఇజ్రాయెల్ కేవలం 'సందర్శన'కు మాత్రమే అనుమతించింది. అంతేకాదు.. పశ్చిమాసియాలోకి కొత్త ఆయుధాలు తీసుకురాబోమని అమెరికాకు హామీ ఇచ్చి ఆ దేశ తనిఖీ బృందం కళ్లుగప్పింది. ఇక్కడ శుద్ధి చేసిన యురేనియం కోసం అమెరికాలోని అపొలో పట్టణంలోని న్యూమెక్ (ది న్యూక్లియర్ మెటీరియల్ అండ్ ఎక్విప్‌మెంట్ కార్పొరేషన్)ను ఇజ్రాయెల్ ఏజెంట్లు పలుమార్లు సందర్శించి విడతలవారీగా 200–600 పౌండ్ల శుద్ధి చేసిన యురేనియాన్ని అపహరించారు. ఇక సాధారణ యురేనియం కోసం ఆపరేషన్ ప్లమ్‌బాట్‌ను చేపట్టి సముద్రంలో ఓ నౌక నుంచి 200 టన్నుల ముడి యురేనియంను అపహరించారు. అలా ఇజ్రాయెల్ అణ్వాయుధం తయారీలో డిమోనా రియాక్టర్ కీలక పాత్ర పోషించింది.

## ఈ నెలాఖరు నాటికి నక్సలిజం పీడ విరగడవుతుంది: అమిత్ షా

కలలుగన్న 'తిరుపతి నుంచి పశుపతి' వరకు రెడ్ కారిడార్‌ను నిర్మించాలనే కలలను భద్రతా దళాలు పూర్తిగా నాశనం చేశాయని కొనియాడారు.నక్సలిజం పీడను వదిలించడంలో సీఆర్‌పీఎఫ్, కోబ్రా బెటాలియన్ల అసాధారణ కృషిని అమిత్ షా ప్రశంసించారు. భద్రతా దళాల పటిష్ట వ్యూహాల వల్ల నక్సల్స్ ప్రభావం ఇప్పుడు చాలా తక్కువ ప్రాంతాలకు, అది కూడా కొన్ని మారుమూల ప్రాంతాలకే పరిమితమైందని పేర్కొన్నారు. అభివృద్ధికి అడ్డుపడుతూ, పాఠశాలలు, ఆసుపత్రులను ధ్వంసం చేసే మావోయిస్టుల పట్ల ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడదని ఆయన హెచ్చరించారు. ఆయుధాలు పట్టి అమాయకులను పొట్టనబెట్టుకునే వారికి ఆయుధాలతోనే సమాధానం చెబుతామని హోం మంత్రి కఠిన హెచ్చరికలు జారీ చేశారు.మావోయిజం వల్ల దశాబ్దాలుగా వెనుకబడిన గిరిజన ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి పరుగులు తీస్తోందని అమిత్ షా వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ వంటి మారుమూల ప్రాంతాల్లో ఇప్పుడు రోడ్లు, విద్యుత్, మొబైల్ కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలు వేగంగా అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు హింసకు నిలయంగా ఉన్న ఆ ప్రాంతాలు ఇప్పుడు అభివృద్ధికి చిహ్నాలుగా మారుతున్నాయని, గిరిజన బిడ్డలకు ఉపాధి, విద్యావకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

## వైసీపీ సభ్యులపై అసహనం వ్యక్తం చేసిన శాసనమండలి చైర్మన్

అడ్డుకోవడం మీకు అలవాటుగా మారింది" అని ఆయన ఫైర్ అయ్యారు. వాయిదా తీర్మానం ఆమోదం పొందదని ముందే తెలిసినప్పటికీ, కావాలనే నిరసనలు చేస్తూ సభా సమయాన్ని వృథా చేస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. అయినా సభ్యులు శాంతించకపోవడంతో, ఆ గందరగోళం మధ్యే చైర్మన్ ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే, ప్రతిపక్ష సభ్యుల నినాదాలు హోరెత్తడంతో సభను నిర్వహించడం సాధ్యం కాక, చైర్మన్ సభను కొద్దిసేపు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

## 'చనిపోయిన' ఓటర్లను మీ ముందు నిలబెడతా: ఈసీపై మమత ఫైర్

వాడుకుంటోందని మమత ఆరోపించారు. వారి కుట్రను త్వరలోనే బయటపెడతానన్నారు. ఎన్నికలకు ముందు ఇటువంటి కుట్రలు చేయడం ఆ పార్టీకి అలవాటుగా మారిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 54 లక్షల మంది అర్హులైనవారి పేర్లను ఈసీ ఓటర్ల జాబితా నుంచి తొలగించిందని..దీనివల్ల అనేక మంది మైనారిటీ ఓటర్లు, వలస కార్మికులు నష్టపోయారన్నారు. ఏకపక్షంగా ఈ తొలగింపులు చోటుచేసుకున్నాయని, తమ స్థానికతను నిరూపించుకోవడానికి బెంగాల్ ప్రజలకు ఒక్క అవకాశమూ ఇవ్వలేదని విమర్శించారు.

## బ్లూస్పారో.. అంతరిక్షం అంచు నుంచి దూసుకొచ్చి.. ఖమేనీని టార్గెట్ చేసి..

2,000 కి.మీ.దూరంలో ఉన్న లక్ష్యాన్ని ఛేదించగలదు. 6.5 మీటర్ల పొడవు, 1.9 టన్నుల బరువు ఉంటుంది. యుద్ధ విమానం నుంచి ఈ అధునాతన బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగిస్తారు. అది బయటకు దూసుకురాగానే భూవాతావరణం అంచుకు వెళ్లి.. తిరిగి అక్కడి నుంచి భూమి మీద ఉన్న లక్ష్యాన్ని టార్గెట్ చేస్తుంది. అందుకే దీనిని 'మిస్సైల్ ఫ్రమ్ స్పేస్'గా పిలుస్తుంటారు. ఇది చాలాసార్లు శబ్ద వేగంతో నిలువుగా టార్గెట్ మీదకు పడిపోతుంది. దాంతో గగనతల రక్షణ వ్యవస్థలు దానిని గుర్తించి స్పందించడానికి సమయం ఉండదు. ఈ వ్యవస్థలు పైనుంచి నిటారుగా వచ్చే వాటిని అంత సులభంగా గుర్తించలేవు.శత్రుదేశాల నుంచి వచ్చే బాలిస్టిక్ మిస్సైళ్లను అడ్డగించేందుకు ఇజ్రాయెల్ (×ంత్రీఖవశ్రీ) యారో మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది. దాని టెస్టింగ్ కోసం ఈ స్పారో క్షిపణులను తయారుచేసింది. ఇందులో బ్లూ, బ్లాక్, సిల్వర్ స్పారో అని మూడు రకాల క్షిపణులు ఉన్నాయి. తొలుత వీటిని టెస్టింగ్ కోసమే తీసుకువచ్చినప్పటికీ.. తర్వాత వాటిని శత్రుదేశాలపైనా ప్రయోగిస్తోంది. అతి తక్కువ సమయంలో అత్యంత కచ్చితత్వంతో చేసే దాడులకు బ్లూ స్పారో బాగా సరిపోతుందని రక్షణరంగ నిపుణులు చెప్తున్నారు. ఇప్పుడు ఇదే ఖమేనీ సహా ఇతర ఉన్నతాధికారులు సమావేశమైన కాంపౌండ్‌ను ఢీకొట్టింది. ఫిబ్రవరి 28 ఉదయం 7.30గంటల సమయంలో ఇజ్రాయెలీ ఎఫ్–15 యుద్ధ విమానాలు, ఇతర ఎయిర్‌క్రాఫ్ట్‌లను అమెరికా–ఇజ్రాయెల్ బలగాలు మోహరించాయి. రెండు గంటల తర్వాత 30 క్షిపణులను లాంచ్ చేశాయి. అందులో బ్లూస్పారో కూడా ఉన్నట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి.

## ఏపీలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను ప్రోత్సహిస్తాం

రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల వివరాలు, ఈఎంసీలో పరిశ్రమలకు ఇప్పటికే కేటాయించిన భూ విస్తీర్ణం, ఖాళీగా ఉన్న భూ విస్తీర్ణంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో మూడు ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఉన్నాయన్నారు. ఏపీలో డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు ఉంది కాబట్టే... ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని, ఎలక్ట్రానిక్ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేయాలని కేంద్రం కూడా ప్రోత్సహిస్తోందన్నారు. ఇందులో భాగంగా విశాఖలో ఏసిప్ అనే సంస్థకు భూములు కేటాయించినట్లు చెప్పారు. ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని, చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే.. యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు.

## బొత్సకు మళ్లీ అస్వస్థత... పరిస్థితి గమనించి సూచన చేసిన పయ్యావుల

పడటాన్ని గమనించిన మంత్రి పయ్యావుల కేశవ్ వెంటనే స్పందించారు.

బొత్స ఇబ్బందిని గుర్తించిన మంత్రి పయ్యావుల.. ప్రసంగాన్ని కాసేపు నిలిపివేసి, కూర్చుని విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ అధికారులు వెంటనే వైద్యులను మండలికి పిలిపించారు. అక్కడికి చేరుకున్న వైద్య బృందం అసెంబ్లీ ఆవరణలోని డిస్పెన్సరీలో బొత్సకు పలు రకాల పరీక్షలు నిర్వహించింది. రక్తపోటు (బీపీ)లో హెచ్చుతగ్గుల కారణంగానే బొత్స అస్వస్థతకు గురయ్యారని డాక్టర్లు తెలిపారు. ప్రస్తుతం ఆయనకు విశ్రాంతి చాలా అవసరమని వైద్యులు స్పష్టం చేశారు.అస్వస్థత నేపథ్యంలో అసెంబ్లీ వైద్యులు.. బొత్సకు రెగ్యులర్ గా చికిత్స అందించే స్పెషలిస్ట్ డాక్టర్లతోనూ మాట్లాడారు. ప్రస్తుతం బొత్స ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. అయితే ముందస్తు జాగ్రత్తగా, మెరుగైన వైద్య చికిత్స కోసం బొత్సను హైదరాబాద్ కు తరలించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఇటీవలే బొత్స అనారోగ్య సమస్యలతో హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే.

## వెలుగులోకి మరిన్ని ఎప్‌స్టీన్ ఫైళ్ల..ట్రంప్‌పై సంచలన ఆరోపణలు

మహిళ ఆరోపించింది. అనంతరం వారు ఇరువురు తనపై లైంగిక దాడికి పాల్పడినట్లు తెలిపింది. ఆ సమయంలో ట్రంప్ తనతో అసభ్యంగా ప్రవర్తించినట్లు వెల్లడించింది. ఎప్‌స్టీన్ ఫైల్స్ వివాదం మొదలైనప్పటి నుంచి ఆ ఘటనలకు సంబంధించిన వివరాలు బయటకు చెప్పొద్దని తనకు, తన కుటుంబసభ్యులకు బెదిరింపు కాల్స్ వచ్చినట్లు తెలిపింది. ముందు ఇరాన్ పని ముగించి.. క్యూబా సంగతి చూస్తాం: ట్రంప్

అయితే గతంలో తాము విడుదల చేసిన పలు ఎప్‌స్టీన్ ఫైళ్లలో సదరు మహిళ ట్రంప్‌పై అసత్య ఆరోపణలు చేసినట్లు పలువురు పేర్కొన్నారని న్యాయశాఖ అధికారులు వెల్లడించారు. దీంతో వాటిని పరిశీలనకు పంపామన్నారు. తుది పరిశీలన అనంతరం గురువారం 47వేల పత్రాలు విడుదల చేశామన్నారు. దీంతో ఎప్‌స్టీన్ ఫైళ్లను ట్రంప్ ప్రభుత్వం నిర్వహిస్తోన్న తీరుపై డెమోక్రాట్లు దర్యాప్తు చేపట్టారు. కాగా ఎప్‌స్టీన్ ఫైళ్లతో తనకు ఎలాంటి సంబంధం లేదని గతంలో ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. అయినప్పటికీ ఆయనపై ఆరోపణలు ఉన్న పత్రాలను న్యాయశాఖ మళ్లీ విడుదల చేయడం గమనార్హం.





## శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా కార్డన్ అండ్ సెర్చ్

### సరైన పత్రాలు లేని 15 మోటార్ సైకిళ్లు,2 ఆటోలు స్వాధీనం

**(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, మార్చి 06)**

శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు తాళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళ్లూరు శివారులో ఉన్న పాముల కాలనీ ఏరియాలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సెర్చ్‌లో దర్శి సీఐ వై రామారావు, సర్కిల్ పరిధిలోని తాళ్లూరు, ముండ్లమూరు ఎస్ఐలు మల్లికార్జున, కమలాకర్ మరియు అలాగే పోలీసు సిబ్బందితో కలిసి జల్లెడ పట్టడం జరిగింది. ఫింగర్ ప్రింట్స్ ఐడెంటిఫికేషన్ డివైస్ ద్వారా అనుమానితులను చెక్ చేసినారు. ఈ తనిఖీల్లో భాగంగా ముఖ్యంగా గంజాయి గురించి, అలాగే మత్తు పదార్థాల గురించి తనిఖీలు చేయడం జరిగింది. పాముల కాలనీ ప్రాంతానికి సంబంధించిన అన్ని ఇళ్లలో తనిఖీలు చేపట్టి, సరైన డాక్యుమెంట్లు మరియు నంబర్ ప్లేట్లు లేనటువంటి 15 బైకులు, 2 ఆటోలు గుర్తించి, ఆ వాహన యజమానులకు కొంతమందికి చలనాలు వేయటం, అలాగే రోడ్డు ప్రమాదాలు, మాదక ద్రవ్యాల వాడకం వలన కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు కొత్త చట్టాలు మరియు మహిళలపై నేరాలు మరియు శిక్షలు గురించి అవగాహన కల్పించడం కూడా జరిగింది. గంజాయి, మాదకద్రవ్యాలు వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం మొత్తం నష్టపోతుందని సిఐ గారు వివరించారు. డ్రగ్స్, గంజాయి విక్రయం లేదా వినియోగానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.





## అద్దంకిలో కొనసాగుతున్న విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ

### యువనేత గొట్టిపాటి హర్షవర్ధన్ చేతుల మీదుగా 91 మందికి సైకిళ్లు

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 06)**


అద్దంకి నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతోంది. ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అసెంబ్లీ సమావేశాల్లో నిమగ్నమై ఉండటంతో టీడీపీ యువనేత, మంత్రి గొట్టిపాటి రవికుమార్ తనయుడు హర్షవర్ధన్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. అద్దంకి మండలం ధేనువు కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 91 విద్యార్థులకు యువనేత హర్షవర్ధన్ శుక్రవారం నాడు సెయిల్ కంపెనీ సహకారంతో సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా హర్షవర్దన్ మాట్లాడుతూ ఇప్పటి వరకు పంపిణీ చేసిన 8,500 పైగా సైకిళ్లలో సెయిల్ కంపెనీ సీఎస్ఆర్ నిధులతో 2000 సైకిళ్లను అందజేశారని హర్షం వ్యక్తం చేశారు.

వేలాది మంది విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా అందించడమనే మహా క్రతువు నిర్విఘ్నంగా కొనసాగడానికి సెయిల్ వంటి అనేక కంపెనీలు, దాతల సహకారం మరువలేనిదని కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా సైకిళ్లపై పాఠశాలలకు వచ్చేప్పుడు పాఠించాల్సిన రహదారి భద్రతా నిబంధనలను విద్యార్థులకు చెప్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ విద్య సంవత్సరంలో పదో తరగతి చదివే విద్యార్థులందరూ మంచి మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలు సాధించాలని యువనేత హర్షవర్దన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు పలువురు పాల్గొన్నారు.








ప్రకాశం

మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
07.03.26 శనివారం

# టీడీపీ నేతపై రెవిన్యూ జులుం సమాచారం అడిగితేనే స్టేషన్‌లో పెట్టారు

**దివ్యాంగుడనే కనికరం చూపని తహశీల్దార్**
**ప్రశ్నిస్తే పరిస్థితేమిటో అంటున్న ప్రజానీకం...!**
**స్టేషన్ నుంచి తీసుకొచ్చిన టీడీపీ నేతలు**





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 06)

*అతను ఓ విభిన్న ప్రతిభావంతుడు...అంతే గాక అధికార టీడీపీ కనిగిరి నియోజకవర్గ విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షుడు... రెవిన్యూ కార్యాలయంలో సమాచారం కోసం వెళ్లిన అతనికి సమాధానం చెప్పాల్సిన రెవిన్యూ అధికారులు అతడిని దూషిస్తూ, కనీసం మానవతా ధృక్పదం కూడా లేకుండా దివ్యాంగుడు అనే కనికరం లేకుండా తహశీల్దార్ పోలీస్ స్టేషన్‌లో పెట్టించిన ఉదంతమిది....*

వివరాల్లోకి వెళితే కనిగిరి నియోజకవర్గ విభిన్న ప్రతిభావంతుల టిడిపి అనుబంధ విభాగం అధ్యక్షులు జలపాటి తిరుపతి ఫిబ్రవరి 2వ తేదీన కనిగిరి రెవిన్యూ గ్రామంలోని సర్వే 632 కు సంబంధించిన 10(1) అడంగల్ కాపీ ఇప్పించాలని అమరావతి గ్రౌండ్‌లో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో అర్జీ ఇచ్చాడు. ఆ అర్జీ కనిగిరి తహశీల్దార్ లాగిన్‌కి వచ్చిందని, నీ సమస్య త్వరలో పరిష్కారం అవుతుందని ఫోన్ మెసేజ్ సైతం వచ్చింది. కానీ రోజులు గడుస్తున్నా సమాచారం ఇవ్వకపోవడంతో దరఖాస్తుదారుడు అయిన దివ్యాంగుడు జలపాటి తిరుపతి గురువారం సాయంత్రం తహశీల్దార్ వద్దకు వెళ్ళాడు. వచ్చిన సమస్య పై తహశీల్దార్ నర్రా జయలక్ష్మి కి వివరించే క్రమంలో తిరుపతి ఫోన్ చూసుకుంటున్నాడు. ఫోన్ రికార్డు చేసి బ్లాక్ మెయిల్ చేస్తావా...ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ తహశీల్దార్ తిరుపతి పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యేకే మా పై ఫిర్యాదు చేస్తావా అంటూ పోలీసులకు ఫోన్ చేసి పిలిపించి తిరుపతిని స్టేషన్‌కు పంపారు. దివ్యాంగుడు అని కూడా చూడకుండా వీడి కథ పోలీసులే చూసుకుంటారు అంటూ జులుం ప్రదర్శించడం కనిగిరిలో చర్చనీయాంశమైంది. దరఖాస్తుదారులకు సమాధానం, సమాచారం ఇవ్వాల్సిన రెవిన్యూ అధికారులు ఈ విధంగా వ్యవహరించడం ఎంత వరకు సబబు అని టీడీపీ నాయకుడు జలపాటి తిరుపతి ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి నుండి ఫోన్ లాక్కుని పోలీసులకు ఇవ్వడం ఎంత వరకు సబబు అని దివ్యాంగులు ప్రశ్నిస్తున్నారు. జలపాటి తిరుపతి పై ఆర్థిక నేరస్తుడు, ఉగ్రవాదుల పట్ల వ్యవహరించే విధంగా అధికారులు ప్రవర్తించడం ఎంత వరకు సబబు అని అధికార పార్టీ నాయకులే ప్రశ్నించడం గమనార్హం.

**ప్రశ్నిస్తే పరిస్థితి ఏమిటో ? జలపాటి తిరుపతి**

సమాచారం అడిగితేనే నన్ను స్టేషన్‌కు పంపారు. అదే అధికారులను ప్రశ్నిస్తే పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదన్నారు. విఆర్ఓ, తహశీల్దారు దివ్యాంగుడినైన తన పై పరుష పదజాలంతో నన్ను మానసికంగా వేధించారని ఆరోపించారు. ఎమ్మెల్యేకే మా పై ఫిర్యాదు చేస్తావా అంటూ ఫోన్ లాక్కున్నారని తిరుపతి మీడియాకు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి వచ్చిన వెంటనే నేరుగా కలిసి తహశీల్దార్, విఆర్ఓ లపై ఫిర్యాదు చేస్తానన్నారు.



**తిరుపతిని స్టేషన్ నుంచి తీసుకువచ్చిన టిడిపి నేతలు**

రెవిన్యూ అధికారుల ఫోన్ ఫిర్యాదుతో తిరుపతిని పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ఫోన్ కూడా లాక్కున్న రెవిన్యూ అధికారులు తిరుపతి ఫోన్‌ను పోలీసులకు అప్పగించారు. తిరుపతి ఫోన్‌లో ఎటువంటి ఫోన్ రికార్డులు, వీడియో రికార్డులు, తప్పుడు మెసేజ్‌లు లేకపోవడంతో ఫోన్ ను పోలీసులు తిరుపతికి ఇచ్చేశారు. విషయం తెలుసుకున్న టీడీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, టీడీపీ సీనియర్ నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డిలు స్టేషన్‌కు వెళ్ళి తిరుపతి ని తీసుకువచ్చారు. సమాచారం అడిగిన వ్యక్తికి ఆ సమాచారం ఉంటే ఇవ్వాలని, లేకుంటే లేదని రాతపూర్వకంగా చెప్పాలే కాని దివ్యాంగుడైన టిడిపి నేత పై రెవిన్యూ అధికారులు బరితెగించి వ్యవహరించడం ఎంత వరకు సరైనది అని టిడిపి నేతలు వ్యాఖ్యానించడం గమనార్హం. తహశీల్దార్ నర్రా జయలక్ష్మి, విఆర్ఓ శ్రీకాంత్ లపై ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి ఫిర్యాదు చేసేందుకు టీడీపీ నాయకులు సిద్ధమయ్యారు. దివ్యాంగుడు విషయమై తహశీల్దార్ జయలక్ష్మిని ఫోన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నించగా డిపార్ట్‌మెంట్ ఫోన్ కలవకపోవడం గమనార్హం.

# నేను స్పందించే స్థాయి బాలినేనికి లేదు

- కల్తీ లడ్డు వ్యవహారంలో తప్పు జరిగింది వాస్తవం
- కల్తీ చేసిన వారిని వెంకటేశ్వర స్వామి క్షమించడు
- వెంకటేశ్వరస్వామి అంటే జగన్‌కి భక్తి ఎక్కువ
- ప్రజా సమస్యల పై తమ వాణి వినిపించేందుకే
- ప్రతిపక్ష హోదా కోరుతున్నాం
- మీడియాతో వైసీపీ రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మార్చి 06)

నేను స్పందించే స్థాయి బాలినేనికి లేదని వైసిపి రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. వైసిపి రాజ్యసభ సభ్యులు, మాజీ రాష్ట్రమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి బావ వైవి సుబ్బారెడ్డి శుక్రవారం ఒంగోలు విచ్చేశారు. ఈ సందర్భంగా వైవి మాట్లాడుతూ బాలినేని ఏవో వ్యాఖ్యలు చేస్తే నేను స్పందించాలా అని ప్రశ్నించారు. ఆయన వ్యాఖ్యల పై స్పందించటానికి జిల్లా స్థాయి నాయకత్వం, ఒంగోలు నియోజకవర్గ స్థాయి నాయకత్వం వైసీపీలో ఉందన్నారు. అలాగే తిరుమల లడ్డు విషయంలో కల్తీ జరిగిందన్నారు. సిట్ ఈపాటికే, లడ్డు నెయ్యి విషయంలో కల్తీ జరిగిందని, జంతు కొవ్వు కలవలేదని వివరించిందన్నారు. అయితే టిడిపి నేతలు సిట్ నివేదికలను పదే పదే వక్రీకరిస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలను సైతం సుప్రీంకోర్టు తప్పు పట్టిందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో భక్తుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడకూడదని సూచించిందన్నారు. తప్పు ఎవరు చేసినా ఒప్పుకోవాల్సిందే అన్నారు. అది బిఆర్ నాయుడు అయినా, కరుణాకర్‌రెడ్డి అయినా, వైవి సుబ్బారెడ్డి అయినా తప్పు అంగీకరించాల్సిందే అన్నారు. లేనిపక్షంలో వెంకటేశ్వరస్వామి వారికి (తరువాయి 4లో...)

# ఫైల్స్ అన్ని అప్ లోడు చేయాలి



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 06)

ప్రతి కార్యాలయంలో ఉన్న ఫైల్స్ ను రోజుకు వంద ఫైల్స్ అప్ లోడు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హల్ నందు డిఆర్ఓ జి గంగధర్ గౌడ్‌తో కలసి ఫైల్స్ అప్ లోడు, బ్యాంక్ లింకేజీ, ఉన్నతి, శ్రీనిధి, బాపట్ల సేవ సేతు వంటి అంశాల పై, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, యంపిడిఓలు, ఏపియంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయంలో ఉన్న ఫైల్స్‌ను రోజుకు వంద చొప్పున అప్ లోడు చేయాలని, ఫైల్స్ అప్ లోడ్‌లో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఈడియంతో మాట్లాడి పరిష్కారం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. బ్యాంక్ లింకేజీ కి సంబంధించి బ్యాంకుల వారిగా జాబితా ఇవ్వాలని, బ్యాంక్ లింకేజీకి సంబంధించి 184 చేశారని మిగిలినవి కూడా వెంటనే పూర్తిచేయాలన్నారు. ఉన్నతి, శ్రీనిధి, పియంఎఫ్ఈ, పియంఈజిపి, కి సంబంధించి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, 24 గంటలకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, శ్రీనిధి రికవరీ బాగాలేదని పెండింగ్ లేకుండా చేయాలని డిఆర్డీఏ పిడిని ఆదేశించారు. క్రింది స్థాయి సిబ్బందిని ఇబ్బంది పెట్టకుండా వారి చేత పని చేయించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు, ఎంపిడిఓల నుండీ పెండింగ్ ఉన్న 2325 బ్యాంక్ ఖాతాలు అన్నింటినీ ఈకేవైసి పూర్తి చేసి మనుగడలలోకి తీసుకురావాలని యల్‌డియంను, జిల్లా ట్రెజరీ డిడిని ఆదేశించారు. యూనిఫైడ్ సర్వే జిల్లాలో వేగవంతంగా చేయాలని ప్రతి రోజు 1000 చేయించాలని ఎంపిడిఓ లను ఆదేశించారు. జిల్లాలో ఇంకా 32 కోట్లు హౌస్ టాక్స్ పెండింగ్ ఉందని రోజుకు 4 లక్షలు వసూలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా లో ఒక విన్నూతనమైన కార్యక్రమం బాపట్ల సేవ సేతు ద్వారా ఎస్సీ, ఎస్టీ, బిసి, వసతి గృహంలోను, పిహెచ్‌సిలలోను, (తరువాయి 4లో...)

# పెన్షన్ కావాలా అయితే మీ ఇంటికి మేము రాం... మీరే సచివాలయంకు రండి...!!!

**ఇదీ పొదిలి ఒకటో**
**సచివాలయ సిబ్బంది నిర్వాకం**
**6వ తేదీ వచ్చినా నేటికీ అందని పెన్షన్**
**ప్రభుత్వం ఎంత చేస్తున్నా ఫలితం శూన్యం**
**ప్రభుత్వ ప్రతిష్టను దిగజారుస్తున్న**
**పొదిలి అధికారులు**

4



# రిలయన్స్ మార్ట్ పై కేసు నమోదు సిబ్బందికి వార్నింగ్

**మార్ట్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడుస్త్రఅల**
**గడువు ముగిసిన ఆహార పదార్థాలు, కుళ్ళిన పండ్లు స్వాధీనం**




(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 06)

మార్కాపురం జిల్లాలోని పొదిలిలోని విశ్వనాథపురం కర్నూల్ రోడ్డులో ఏర్పాటు చేసిన రిలయన్స్ మార్ట్‌లో జిల్లా ఆహర భద్రత అధికారి శివతేజ ఆకస్మికంగా తనిఖిలు నిర్వహించి కేసు నమోదు చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. జిల్లా ఆహార భద్రత అధికారి శివతేజ మాట్లాడుతూ మార్ట్ పై పలు ఫిర్యాదులు రావడంతో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించామన్నారు. ఆహారవస్తుల పై జాగ్రత్తలు తీసుకొకుండా గడువు ముగిసిన, నిల్వ ఉంచిన ఆహర పదార్ధాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. ప్రజలు ఆహరవస్తువుల పై జాగ్రత్తగా ఉండాలన్నారు. గడువు ముగిసిన వస్తువులను గమనించాలని ఆయన సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కుళ్ళిపొయిన పండ్లను ఆయన స్వయంగా చెత్తబుట్టలో వేశారు. ప్రజల ఆహారభద్రత విషయంలో ఎటువంటి రాజీ లేదని, అక్రమంగా నిల్వ ఉంచిన, గడువు ముగిసిన వస్తువులు అమ్ముతున్న తమ దృష్టికి తీసుకరావాలని ఆయన కొరారు.

## పోలీస్ స్టేషన్‌కను సందర్శించిన సిఐ





(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, మార్చి 06)
ఒంగోలు రూరల్ సీఐ ఎం శేషగిరిరావు నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ ను శుక్రవారం సందర్శించారు. నాగులుప్పలపాడు జెడ్ పి హై స్కూల్ విద్యార్థినులకు పోలీసు వ్యవస్థ, న్యాయవ్యవస్థ, ఫ్రెండ్లీ పోలీసింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వంటి అంశాల గురించి తెలియ పరిచి అవగాహన కల్పించారు. ఆయనతో పాటు ఎస్ఐ మహేంద్ర నాయక్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయినులు ఉన్నారు.

## 48వ డివిజన్‌లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న టిడిపి నాయకులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 06)
ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సూచనల మేరకు శుక్రవారం 48వ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ నాయకులు, నగర కమిటీ, అనుబంధ కమిటీ, డివిజన్ నాయకులు అందరూ పర్యటించి శానిటైజేషన్ సిబ్బందికి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ముఖ్యంగా డివిజన్లో డ్రైనేజీ సమస్య ఉందని నాయకుల దృష్టి తీసుకెళ్లడంతో అధికారులతో మాట్లాడి సమస్య తీర్చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేమూరి మాలాద్రి, నగరపార్టీ అధ్యక్షులు బండారు మదన్, పాదటి సుబ్బారావు, టిడిపి సీనియర్ నాయకులు పాలపర్తి లక్ష్మీనారాయణ, వేమూరు శ్రీనివాసరావు, సుబ్బారావు, ఉండవల్లి రాము, బి శ్రీనివాసరావు, అంకరాజు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తర్లుపాడులో ఘనంగా ఇఫ్తార్ విందు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మార్చి 06)
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని తర్లుపాడు మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు కోప్షన్ అక్బర్ వలి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. స్థానిక కోప్షన్ సభ్యులు షేక్ అక్బర్ వలి నివాసం వద్ద గురువారం సాయంత్రం ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గిద్దలూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, గ్లోబల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ షంషీర్ అలీ బేగ్ విచ్చేశారు. వారికి ముస్లిం పెద్దలు, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. రోజంతా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులతో కలిసి మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, డాక్టర్ షంషీర్ అలీ బేగ్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణకు, దానగుణానికి మారుపేరని, ఇలాంటి ఇఫ్తార్ విందులు ప్రజల మధ్య సోదరభావాన్నిపెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులకు రంజాన్ ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపీ నాయకులు మురారి వెంకటేశ్వర్లు, షైక్ రఫీ, వన్నెబోయిన బాలయ్య, పల్లెపోగు ప్రభాకర్, ఉత్తమ్, కుమ్మరి శ్రీను నాయకులు, ముస్లిం సోదరులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అక్బర్ వలి ఆధ్వర్యంలో అతిథులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు.

# పెన్షన్ కావాలా అయితే మీ ఇంటికి మేము రాం...

### మీరే సచివాలయంకు రండి...!!!

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 06)
పెన్షన్ కావాలంటే పొదిలి సచివాలయం 1 సిబ్బంది తమ కార్యాలయానికి రావాల్సిందేనంటూ హుకుం జారీ చేయడం వారి పనితీరుకు అద్దం పడుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పెన్షన్‌ను అందజేస్తుంది. సెలవులు ఏమైనా వస్తే ఒక రోజు ముందుగానే పేదలకు వారి అవసరాలను గుర్తెరిగి ప్రభుత్వం పెన్షన్ అందజేస్తుంది. ఈ పెన్షన్ అందిస్తూ కూటమి నాయకులు సైతం పోటీలు పడి మరీ ఫోటోలకు ఫోజులు ఇచ్చి పెన్షన్ లు అందజేస్తున్నారు. కానీ పొదిలి పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన వృద్ధులు, దివ్యాంగులకు మాత్రం 6వ తేదీ పూర్తయినా నేటికీ అక్కడ కొంత మందికి పెన్షన్ అందించలేదంటే సదరు పొదిలి సచివాలయం 1 సిబ్బంది ఏ విధంగా పని చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. పొదిలి నగర పంచాయతీ పరిధిలో సచివాలయం 1 సిబ్బంది పెన్షన్ కావాలనుకే మీరు పించన్ కావాలంటే కార్యాలయానికి రావాలని, మేము మీ ఇంటికి వచ్చి ఫించన్ ఇచ్చే పరిస్దితి లేదని తెగేసి చెబుతున్నారని వృద్దులు వాపోతున్నారు. అన్ని సక్రమంగా ఉంటే మాకు పించన్ ఎందుకిస్తారని ప్రశ్నిస్తున్నారు. వృద్ధాప్యం, అవిటితనం వంటి లోపాలు ఉండటంతో కదలలేని పరిస్థితిలో మమ్ములను ఇబ్బంది పెట్టడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు? ఎవరో ఒకరి సహాయంతో సచివాలయం వెళితే అధికారులు అందుబాటులో ఉండక గంటల తరబడి వేచి ఉండి వట్టి చేతులతో తిరుగుముఖం పట్టవలసిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఇటువంటి సిబ్బంది పై చర్యలు తీసుకుని ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చూడాలని, తమకు ఇంటికి పెన్షన్ అందే విధంగా చర్యలు తీసుకవాలి పెన్షన్‌దారులు కోరుతున్నారు.

# ఫైల్స్ అన్ని అప్ లోడు చేయాలి



అంగన్వాడీ కేంద్రాలలో అవసరమైన వస్తువులు దాతల ద్వారా అందజేయడం జరిగిందని, బాపట్ల సేవ సేతు కార్యక్రమంకు సంబంధించి అధికారులు, ప్రజా ప్రతినిధులు, మీడియా ప్రతినిధులతో యంపిడిఓలు, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలన్నారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా పంచాయతీ అధికారి యల్ ప్రభాకర్‌రావు, ఐసిడిఎస్, డిఆర్డీఏ, మెప్మా పిడీలు రాధమాదవి, సింగయ్య, ఆనంద పాల్, డియం అండ్ హెచ్ఓ, ఎస్ విజయమ్మ, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, జిల్లా రవాణా అధికారి పరందామరెడ్డి, పౌర సరఫరా శాఖ డియం శ్రీలక్ష్మి, డిసిహెచ్ ఎస్ పద్మావతి, మార్క్‌ఫెడ్ డియం కారుణశ్రీ, పశు సంవర్ధశాఖ జెడి వేణుగోపాల్, యల్‌డియం, డిటిఓ, యంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# నేను స్పందించే స్థాయి బాలినేనికి లేదు

తగిన శిక్ష విధిస్తారని పేర్కొన్నారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు 16 సార్లు కల్తీ నెయ్యిని వెనక్కి పంపిన ఘనత తమదే అన్నారు. టిడిపి హయాంలో వచ్చిన నాలుగు కల్తీ నెయ్యి ట్యాంకర్లను వెనుక పంపి, వేరే కంపెనీ పేరుతో మళ్లీ తెప్పించి, లడ్డులో కలిపిన ఘనత టిడిపిది అన్నారు. ఇందాపూర్ డైయిరి నెయ్యికి కిలోకు రూ.650 ఎందుకు ఇస్తున్నారో చెప్పాలని వైసీపీ నేతలు శాసనమండలిలో ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పడం లేదన్నారు. జగన్ కి వెంకటేశ్వరస్వామి అంటే విపరీతమైన భక్తి అన్నారు. అందుకే ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం స్వామివారికి స్వయంగా పట్టు వస్త్రాలు అందించారన్నారు. అధికారంలోకి రాకముందు పాదయాత్ర ముగిసిన అనంతరం నేరుగా తిరుమల కొండ ఎక్కి మొక్కు తీర్చుకున్నారన్నారు. కేవలం ప్రజా సమస్యల పై ఎక్కువ సమయం మాట్లాడేందుకే అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇవ్వాలని తాము డిమాండ్ చేస్తున్నామని వివరించారు.

# గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపుతున్న ప్రకాశం జిల్లా పోలీసులు

### ఒంగోలు రైల్వే స్టేషన్‌లో, రైళ్లలో విస్తృత తనిఖీలు

### 1.2 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 06)
గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆధ్వర్యంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్, ఎస్ఐలు, స్పెషల్ పార్టీ, ఈగిల్ టీం, జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది సమన్వయంతో పాల్గొని, మాదకద్రవ్యాలను గుర్తించే జాగిలం సహాయంతో ఒంగోలు రైల్వే స్టేషన్‌తో పాటు పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ కేంద్రాలు తదితర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా కనిపించిన పార్సిళ్లు, ప్రయాణికుల బ్యాగులు మరియు ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా పూర్తిగా పరిశీలించారు. ఈ క్రమంలో ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్‌లో ఒంగోలు నుంచి కావలి వరకు పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో సుమారు 1.2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన మచ్చా భూను ను అదుపులోకి తీసుకుని, తదుపరి దర్యాప్తు నిమిత్తం జిఆర్‌పి పోలీసులకు అప్పగించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే, విక్రయించే, వినియోగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. గంజాయి, మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266కు తెలియజేయవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలియజేశారు. ఈ తనిఖీలో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐలు సుదర్శన్, శ్రీరామ్, చెంచయ్య, ఈగల్ టీం సిబ్బంది, డాగ్ హ్యాండ్లర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితమైన మాతృత్వం, పిఎంఎంవివై పథకాలపై అవగాహన కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి రూరల్, మార్చి 06)
మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆరోగ్య శాఖ సహకారంతో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్, ఆధ్వర్యంలో కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణ కోసం సురక్షితమైన మాతృత్వం, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సరోజినీ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు గర్భధారణ సమయంలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, పోషకాహారం తీసుకోవడం, ఐరన్ మరియు కాల్షియం మాత్రలు వినియోగించడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలితో సురక్షితమైన మాతృత్వం ప్రారంభమవుతుందని అన్నారు. గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకం ద్వారా గర్భిణీ స్త్రీలకు ఆర్థిక సహాయం అందుతుందని, అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేసుకుని ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ పథకం గర్భిణీ, పాలిచ్చే తల్లులకు మెరుగైన ఆరోగ్యం, పోషకాహారం, వేతన నష్ట పరిహారం కోసం మొదటి బిడ్డకు రూ.5,000, రెండవ బిడ్డకు ఆడపిల్ల అయితే రూ.6,000 వరకు ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎన్.ఎం ఎన్ రూత్ కుమారి గర్భిణీలకు ఆరోగ్య జాగ్రత్తలు, టీకాల ప్రాముఖ్యత పై వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్లు పార్వతి, మల్లేశ్వరి, ధనలక్ష్మి, తల్లిదండ్రులు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



# జనగణన నిర్వహణకు అధికారులు సిద్ధం కావాలి

### జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ






(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 06)
జనగణన నిర్వహణకు అధికారులు సిద్ధం కావాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట తెలిపారు. జనగణన-2026 నిర్వహణపై ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎండిఓలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రారంభమైంది. జనగణన పక్కాగా ఉండాలంటే అధికారులు నిబద్ధతతో పనిచేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. మే నెల నుంచి జనగణన మొదలుకానుందన్నారు. జనగణన కార్యక్రమం జిల్లాలో సమర్థంగా నిర్వహించడానికి 13 మంది జిల్లా అధికారులను కమిటీగా నియమించామన్నారు. తొలి విడతలో ఆర్డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇదే క్రమంలో ఉపతహసిల్దార్లు, సహాయ గణాంకాల అధికారులు, సీనియర్ సహాయకులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. జనగణన ప్రక్రియ మే నెల ఒకటి నుంచి ప్రారంభించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నాయని జనగణన సంయుక్త సంచాలకులు ప్రసన్న కుమార్ చెప్పారు. జనగణన ప్రక్రియ డిజిటల్ విధానంలో జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో సచివాలయాల సిబ్బంది జన గణనలో పాల్గొంటారన్నారు. డిజిటల్ విధానంలో చేపట్టే జనగణన పక్కాగా ఉండాలన్నారు. ఇందుకొరకే ప్రభుత్వం అత్యధిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. జనగణన కొరకు ప్రత్యేక యాప్ లను ప్రవేశపెడుతుందన్నారు. భవనాలను గుర్తించడం, భవనాలకు సంఖ్య కేటాయించడం, యాప్‌ల ద్వారా వివరాలను నిక్షిప్తం చేయాల్సి ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి గంగాధర్‌గౌడ్, ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎండిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు ఉత్సాహంగా సాగిన క్రీడలు









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 06)** రెండవ రోజు ఉత్సాహంగా ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (మహిళా విభాగం)లో క్రీడలు సాగాయి. ఎపియన్‌జిఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా రెండవ రోజు క్రీడా పోటీలు యన్‌జిఓ హోమ్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని సుమారు 400 మంది మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. రెండవ రోజు ఆటల పోటీలలో భాగంగా లెమన్ అండ్ స్పూన్, టగ్ ఆఫ్ వార్, స్కిప్పింగ్, ఉద్యోగంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్ళు అనే అంశం పై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. లెమన్ అండ్ స్పూన్ పోటీలను డి నాగరాజ కుమారి, జి శైలజ కుమారి, వి తులసిల్, ఆర్ మనోజ్ఞదేవిలు నిర్వాహకులుగా నిర్వహించారు. లెమన్ అండ్ స్పూన్ పోటీ విజేతలు ప్రథమ స్థానం బి భారతి, మెడికల్, ద్వితీయ స్థానం టి శ్రీలక్ష్మి, హెచ్‌డిఎఫ్‌సి ఎలక్ట్రికల్, తృతీయ స్థానం ఎం మల్లిక, ఏఎన్ఎమ్, స్కిప్పింగ్ పోటీలను యస్ కళావతి, యం సంపూర్ణ, ఐ అలేఖ్య, కె అరుణ తదితరులు నిర్వాహించారు. విజేతలుగా ప్రథమ స్థానం కె రమాదేవి, ఏఎన్ఎమ్, రపర్ల సచివాలయం, అమ్మనబ్రోలు పిహెచ్‌సి, ద్వితీయ స్థానం బి భారతి, మెడికల్ పిహెచ్‌సి, కొత్తపట్నం, ఈ సౌమ్య, టిబి ఆఫీసు, ఒంగోలు, వక్తృత్వపోటీలకు ఐ ప్రణతి, సి కవిత, జి సుప్రియ, వి శివ లీల తదితరులు నిర్వాహకులు గా వ్యవరించారు. వక్తృత్వపోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఎపియన్‌జిఓ అసోసియేషన్ మాజీ జిల్లా కోశాధికారి, బొమ్మరిల్లు వ్యవస్థాపకులు పి రాజ్యలక్ష్మి వ్యవహరించారు. కార్యక్రమ నిర్వాహకులుగా ఎపియన్‌జిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కె శరత్ బాబు, జిల్లా కార్యదర్శి అర్‌సిహెచ్ కృష్ణారెడ్డి, మహిళా విభాగం జిల్లా చైర్ పర్సన్ కె కోటేశ్వరమ్మ, కన్వీనర్ సిహెచ్ శిరీష, పి భారతి, యస్ జ్యోతి, యస్ నారాయణమ్మ, డి నాగరాజకుమారి, జి శైలజా కుమారి, లక్ష్మీ రాజ్యం, తదితరులు నిర్వహించగా ఎపియన్‌జిఓ అసోసియేషన్ ఒంగోలు పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి మంజీష్, కార్యదర్శి షేక్ మగ్దుమ్ షరీఫ్, జిల్లా , జిల్లా కోశాధికారి కె శివ కుమార్, కార్యనిర్వహక కార్యదర్శి బి కృష్ణ కిషోర్, ఉపాధ్యక్షులు బి ఏడుకొండలు, అర్ దీపక్ కుమార్, బి విజయ్ కుమార్, తోట శ్రీనివాస్, డి మధుసూదనరెడ్డి, వీరయ్య, జిలానీ, అంకబబు, లక్ష్మణ్, కమిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

# జిజిహెచ్‌ను తనిఖీ చేసిన డిఆర్ఓ చిన ఓబులేసు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 06)** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో ప్రైవేట్ ఆసుపత్రి కంటే దీటుగా వైద్య సేవలు అందుతున్నాయని పేషంట్ల తరఫు వారు చెబుతున్నారని జిల్లా రెవెన్యూ అధికారి చిన్న ఓబులేసు అన్నారు. నగరంలోని జిజిహెచ్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి. వెంకటేశ్వరరావు తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిజిహెచ్ లో అందుతున్న సేవలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఆదేశాల మేరకు సంయుక్తంగా తనిఖీ చేయడం జరిగిందని అన్నారు. ప్రజలకు అందుతున్న వైద్యం శానిటేషన్ నిర్వహణ తదితరు అంశాలను పరిశీలించామని అన్నారు. నలుగురి పేషెంట్లను కూడా విచారించామని వైద్య సేవలు సక్రమంగా అద్దుతున్నాయని భోజనం వసతి కూడా బాగా ఉందని చెబుతున్నారని అన్నారు. సప్త వర్ణాలు పేరుతో ప్రతిరోజు బెడ్డు క్లాత్ మార్చే విధానాన్ని తీసుకొచ్చారని శుక్రవారం పరిశీలనలో ఫ్రైడే అది క్లాత్ పై కూడా ఉందని అన్నారు. డ్రింకింగ్ వాటర్ సమస్య కొద్దిగా ఉందని వాటిని కూడా పరిశీలించమని తెలియజేశారని అన్నారు. మందులు ఇచ్చు గదులు పరిశీలించామని ఒక మందు కూడా ఎక్స్పైరీ డేట్ కి దగ్గరగా లేవని ఏదైనా లోపాలు ఉంటే ఫిర్యాదు కేంద్రంలో సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిజిహెచ్ సూపర్నెంట్ డాక్టర్ ఎం మాణిక్యరావు, సిఎస్ ఆర్ఎమ్ఓ మాధవి లత, అద్దయ్య, తదితరులు ఉన్నారు.


# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పక్కాగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, మార్చి 06)** ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. చెరుకుపల్లి మండలం కావూరు, చెరుకుపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లను కలెక్టర్ ఆదేశించారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాస్తున్న విద్యార్థుల తీరును పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేట్ కళాశాలకు 67 మందిని కేటాయించగా, 64 మంది విద్యార్థులు హాజరయ్యారని, మిగిలిన ముగ్గురు గైర్హాజరైనట్లు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ లక్ష్మీతిరుపతమ్మ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ కళాశాలకు 44 మందిని కేటాయించగా అందరూ హాజరయ్యారని కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ వి భారతి కలెక్టర్ కు వివరించారు. ఆ కేంద్రంలో సౌకర్యాలను ఆయన పరిశీలించారు. పరీక్షా కేంద్రం నిర్వహణ, పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తును ఆయన పరిశీలించారు.







# ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వ సహకారంతో పాటు దాతల సహకారం మరువలేనిది



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, మార్చి 06)** ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వ సహకారంతో పాటు దాతల సహకారం మరవలేనిదని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎర్రగొండపాలెం ప్రధానోపాధ్యాయులు ఎండీ ఖాసీం అన్నారు. యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆదేశాలతో దాత డాక్టర్ షేక్ ఇస్మాయిల్ శుక్రవారం పాఠశాలలో చదువుతున్న 185 మంది పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించడం అభినందనీయమన్నారు. అదే విధంగా వారు పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారం కూడా అందిస్తానని చెప్పడం మన పాఠశాలకు కలిగిన అదృష్టమన్నారు. పరీక్షల వరకు నిరంతరం అల్పాహారం కొనసాగించడానికి ప్రతి రోజు ఒక దాత ముందుకు రావడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ సుబ్బారావు, కొల్లా ధనుమంతరావు, ఎం కిరణ్, పువ్వాడ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పి బాదరయ్య, కాలంగి శ్రీనివాసరావు, రజిని, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు, దాతలకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా దాత డాక్టర్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ పథకాలు, దాతల సహకారంతో మంచి మార్కులతో ముందుకు ఎదగాలని, మన పాఠశాల జిల్లాలోనే ముందుండే విధంగా మంచి ఫలితాలు సాధించాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాలలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారం అందిస్తానని తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మార్చి 06)** ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదేశించారు.

ఆ దిశగా అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు సంబంధిత అధికారులతో శుక్రవారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాస్థాయిలో 3000 మందితో, నియోజకవర్గస్థాయిలో 500 మందితో ఈ వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చినందున నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలన్నారు. వివిధ రంగాలలో విజయం సాధించిన మహిళలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయడంతో పాటు వారి విజయాలను వీడియో రూపంలో చిత్రీకరించి ఆయా కార్యక్రమాల్లో ప్రదర్శించే ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తారని, దానిని ప్రత్యక్షంగా ఈ కార్యక్రమాలలో పాల్గొన్న వారు కూడా వీక్షించే సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రకాశం, మార్కాపురం జిల్లాల నుంచి కూడా రాష్ట్రస్థాయి కార్యక్రమంలో పాల్గొనేందుకు మహిళలను తీసుకువెళ్లేందుకు అవసరమైన బస్సులను కేటాయించాలని చెప్పారు. వీరి రవాణాతో పాటు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే కార్యక్రమాలు విజయవంతమయ్యేలా నోడల్ ఆఫీసర్లను కేటాయించాలని చెప్పారు. జిల్లాస్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో మంత్రులు పాల్గొంటారని, నియోజకవర్గస్థాయిలో స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి చిన ఓబులేసు, డిఆర్డిఏ పిడి నారాయణ, మెప్మా పీడీ ఆనంద్ సత్యపాల్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, ఒంగోలు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు, ఎల్.డి.ఎం. రమేష్, ఐసిడిఎస్ పిడి నాగమణి, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి రాజరాజేశ్వరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు పోలీసు విధులు, నేర నియంత్రణలపై అవగాహన



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, మార్చి 06)** మహిళా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పోలీస్ స్టేషన్‌లో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినులకు ఎస్ఐ శివ రామయ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే విధులు, నేర నియంత్రణ పై అవగాహన కల్పించారు. అనంతరం పోలీసులు వినియోగించే తుపాకులు, ఇతర వాటి పై సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

షణ్ముఖ
వెలుగు

ePaper
www.shanmukhavelugu.com



## సస్పెండ్ చేసిన విలేజ్ సర్వేయర్లను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలి

### విలేజ్ సర్వేయర్ల డిమాండ్

### డిప్యూటీ డైరెక్టర్ కు వినతి పత్రం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 06)

సస్పెండ్ చేసిన విలేజ్ సర్వేయర్ల సస్పెన్షన్ ఆర్డర్లు రద్దు చేయాలని, బేసిక్ పే సవరణ, విధి నిర్వహణకు అవసరమైన సాంకేతిక పరికరాలను అందివ్వాలని డిమాండ్ చేస్తూ విలేజ్ సర్వేయర్లు డిప్యూటీ డైరెక్టర్ కు శుక్రవారం ప్లకార్డులతో ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలేజ్ సర్వేయర్లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొందరు విలేజ్ సర్వేయర్లపై జారీ చేసిన సస్పెన్షన్ ఆర్డర్లు క్షేత్రస్థాయిలో ఎటువంటి విచారణ లేకుండా ఇవ్వడం సరైన పద్ధతి కాదన్నారు. సహజ న్యాయ సూత్రాలు పాటించలేదన్నారు. వెంటనే సస్పెన్షన్ ఆధ్వర్యంలో వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బేసిక్ పేమెంట్ రూ.30 వేలుగా నిర్ణయించాలన్నారు. ఈ సర్వే మరియు భూ రికార్డుల నిర్వహణ సమర్థవంతంగా జరగాలంటే ప్రతి విలేజ్ సర్వేయర్ కు ప్రభుత్వపరంగా లాప్టాప్, జిన్ ఎస్ ఎస్ రోవర్, అవసరమైన సాంకేతిక పరికరాలు సమకూర్చాలని కోరారు. సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## కొల్లూరుపాడు అంగన్వాడీ సెంటర్లో మహిళ దినోత్సవ కార్యక్రమం







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 06)

మండల పరిధిలోని కొల్లురుపాడు అంగన్వాడి సెంటర్ లో సిడిపిఓ మాధవి లత ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపివో మాట్లాడుతూ ప్రధానమంత్రి మాతృత్వ యోజన గురించి తల్లులకు, గర్భవతులకు, బాలింతలకు ఈ పథకం గురించి వివరించడం జరిగింది. అనంతరం మహిళలకు మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్. మొదలైనటువంటి ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపి ఓ డి మాధవి లత, సూపర్వైజర్ కె రమాదేవి, ఏఎన్ఎం, పి సులోచన, ఆశ వర్కర్ డి తులసి, నాయకులు వి ప్రభాకర్, డి రమేష్, డి హరిబాబు, అంగన్వాడి కార్యకర్తలు కె తిరుపతమ్మ, కె పార్వతి, ఎస్ గీత, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ విమోచకుడు అంబేద్కర్

# అంబేద్కర్‌ని విస్మరించిన ప్రభుత్వం

### మహిళా దినోత్సవం జరపటం సిగ్గుచేటు
### ఉద్యోగ సంఘాలు, మహిళా సంఘాలైనా అంబేద్కర్‌కు నివాళులు అర్పించాలి
### దళిత నేత నీలం నాగేంద్ర విజ్ఞప్తి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 06)

మహిళా విమోచకుడు, మహిళా హక్కుల వెలుగుబాట భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ని విస్మరించి కూటమి ప్రభుత్వం మహిళా దినోత్సవం జరపటం మనువాదం అని దళిత హక్కుల పరిరక్షణ సమితి నీలం నాగేంద్రరావు ఆరోపించారు. విద్యావంతులు , మేధావులైన ఉద్యోగ సంఘాలు విదేశీ విప్లవ చరిత్రను వల్లించే మహిళా సంఘాలు మహిళా దినోత్సవం రోజు మహిళల హక్కుల కోసం కేంద్ర న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన అంబేద్కర్‌ను అంటరానివాడనే కారణంతో అగ్రవర్ణ, వర్గ వివక్షతో విస్మరించటం సరికాదన్నారు. భారత దేశంలో వేలాదియులుగా కొనసాగుతున్న మను స్మృతి స్థానంలో మహిళల హక్కులతో సహా మానవ హక్కులతో సర్వజన సంక్షేమ రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టిన అంబేద్కర్‌ను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ప్రతిపక్ష కమ్యూనిస్టు పార్టీలు కూడా విస్మరించాయన్నారు. రష్యా లో వానపడితే ఇండియాలో గొడుగుపెట్టే అగ్రకుల కమ్యూనిస్ట్ మేధావులు , ప్రపంచ మేధావి, కుల, మత, విద్య, ఆర్థిక వివక్ష లేకుండా పురుషులతో సమానంగా అన్ని రంగాలలో మహిళలకు సమాన హక్కు కల్పిస్తూ పార్లమెంట్ లో హిందూ కోడ్ బిల్ ప్రవేశపెట్టిన మహిళా విముక్తి ప్రధాత అంబేద్కర్ ఒక్కరు మాత్రమే అన్నారు. మహిళలకు విద్య, ఆస్థి హక్కు, పునర్వివాహం హక్కు ఉండటానికి వీల్లేదని ఆనాటి కాంగ్రెస్ పార్టీతో సహా ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకించడంతో మహిళా హక్కులు కోసం కేంద్ర న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన మహిళా



పక్షపాతి చరిత్రలో అంబేద్కర్ ఒక్కరు మాత్రమేఅన్నారు , అలాగే భారత దేశనికి స్వతంత్రం ఇచ్చిన బ్రిటన్లో కూడా విద్యావంతులైన మహిళలకు లేని ఓటు హక్కును భారత దేశంలో కుల మతాలకు అతీతంగా, పేద, ధనిక తారతమ్యం లేకుండా 18 సంవత్సరాలు నిండిన మహిళలు అందరికి ప్రభుత్వాలను ఎన్నుకునే ఓటు హక్కు కల్పించిన మహిళ వైతాళికుడు అంబేద్కర్ అన్నారు. ఒక ఓటుకు ఒకే విలువ ప్రతిపాతికన రాష్ట్రపతికైనా , కూలీ పని చేసుకునే కోటమ్మకైనా రాజ్యాంగం ద్వారా మహిళలకు ఓటు హక్కు కల్పించిన అంబేద్కర్ మహనీయుడు అన్నారు. మహిళా కార్మికులకు ప్రసూతి సెలవలు మంజూరు చేసింది కార్మిక శాఖ మంత్రిగా మహిళా రక్షకుడు అంబేద్కర్ మాత్రమే అన్నారు. మహిళా హక్కుల ప్రధాత అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులు అర్పిస్తూ 7,8 తేదీల్లో మహిళా దినోత్సవ వేడుకలు జరపాలని సనాతన కూటమి ప్రభుత్వాన్ని మేధావులైన ఉద్యోగ సంఘాలకు మహిళా సంఘాలకు దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు విజ్ఞప్తి చేశారు.

# గర్భిణులు, బాలింతలకు అవగాహన కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మార్చి 06)

సురక్షిత మాతృత్వం కోసం గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం, వైద్య పరీక్షలు చేయించుకోవడం మరియు ఆసుపత్రిలో కాన్పు చేసుకోవడం చాలా ముఖ్యం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్ సుమలత అన్నారు. అంతర్జాతీయ మహిళా దీనోత్సవం సందర్భంగా మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా మార్చి1 నుండి 20 వరకు గర్భిణులు, బాలింతలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహింస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని చిన్నగంజాం గ్రామంలో గర్భిణులు, బాలింతలకు సురక్షిత మాతృత్వం, ప్రధానమంత్రి మాతృవందన యోజన పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్ సుమలత గర్భవతిగా వున్నప్పుడు పౌష్టికాహారం, తీసుకోవలసిన జాగ్రత్తలు, వైద్య పరీక్షల పై అవగాహన కల్పించారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకంలో భాగంగా మొదటి గర్భవతులకు రూ.5వేలు, రొండో కాన్పు అడపిల్ల పుడితే రూ.6 వేలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. డెలివరీ సమయంలో ఇంటివద్ద సురక్షితం కాదని అసుపత్రిలో డెలివరీ మంచిదని తెలియాజేసారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్ సుమలత, స్కూల్ టీచర్ ఎన్ ధనలక్ష్మి, ఎమ్మెస్కే ఎన్ఎస్ మీనాక్షి, అంగన్వాడీ కార్యకర్తలు, అశా, ఎఎన్ఎమ్, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# కంభం సచివాలయంలో ఆధార్ సెంటర్ పునఃప్రారంభం



(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 06)

కంభం పట్టణంలోని సచివాలయం2లో ఆధార్ సేవలను ప్రజలకు సులభంగా అందించేందుకు ఆధార్ సెంటర్‌ను పునఃప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా స్థానిక ప్రజలు ఆధార్ కార్డు నమోదు, సవరణలు, అప్డేట్‌లు వంటి సేవలను ఒకే చోట పొందే అవకాశముందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజలు ఆధార్‌కు సంబంధించిన వివిధ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే అన్ని సేవలు అందుబాటులో ఉండేలా ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఆధార్ నమోదు, మొబైల్ నంబర్ లింకింగ్, చిరునామా మార్పు, ఇతర సవరణలు వంటి సేవలు ఈ కేంద్రం ద్వారా అందించబడతాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆధార్‌కు సంబంధించిన తమ సమస్యలను పరిష్కరించుకోవాలని అధికారులు సూచించారు. అలాగే ఆధార్ సేవలు పారదర్శకంగా, వేగంగా అందించేందుకు సిబ్బంది చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య, ఎంపీడీవో వీరభద్రాచరి,డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మయ్య, సచివాలయ సిబ్బంది, సంభంధిత అధికారులు పాల్గొన్నారు.



# మార్చి 27 వరకు రబీ సీజన్ కు సంబంధించి రైతులకు 11238 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది

### 45కిలోల యూరియా బస్తా ధర రూ.266.50 మాత్రమే

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 06)

బాపట్ల జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించి మార్చి 27 వరకు రైతులకు 11238 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రబీ సీజనుకు సంబంధించి 11238 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు అందుబాటులో ఉందని రైతులు ఎవ్వరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని యూరియా అవసరమైన రైతులు ఆర్ ఎస్ కె లకు వెళ్లి తెచ్చుకోవాలని తెలిపారు. రబీ సీజన్ కు సంబంధించి నేటి నుండి రాబోయే 21 రోజులకుగాను 11238 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉదన్నారు. ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలలో 1515 మెట్రిక్ టన్నులు, రైతు సేవ కేంద్రాలలో 617 మెట్రిక్ టన్నులు, జిల్లా సహకార మార్కెటింగ్ సోసైటీలలో 237 మెట్రిక్ టన్నులు మరియు ప్రైవేట్ రిటైల్ వ్యాపారుల దగ్గర 2947 మెట్రిక్ టన్నులు మార్క్ ఫెడ్ గోదాములలో 5605 మెట్రిక్ టన్నులు టోకు వ్యాపారుల దగ్గర 294 మెట్రిక్ టన్నులు కంపెనీ గోదాములలో 123 మెట్రిక్ టన్నుల యూరియా మరియు ఎరువులు రైతాంగానికి అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, 45 కిలోల యూరియా బస్తా ధర రూ.266.50 యూరియాను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మించి విక్రయించిన వారి పై కఠిన చర్యలు తీసుకొనబడుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# పోలీస్ స్టేషన్‌లో విద్యార్థినుల కోసం ఓపెన్ హౌస్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 06)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో మహిళల భద్రతకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా దర్శి, కొండేపి, ముండ్లమూరు, కందుకూరు టౌన్, గుడ్లూరు, మేదరమెట్ల, వివిపాలెం, ఒంగోలు టూ టౌన్, నాగులప్పలపాడు, లింగసముద్రం, ఉలవపాడు, పలు పోలీస్ స్టేషన్ లలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని సందర్శించిన విద్యార్థినిలకు పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే విధులు, మహిళా సహాయ కేంద్రం సేవలు, పోలీసుల పనితీరు, వారు ఉపయోగించే పరికరాలు, పలు రికార్డుల నిర్వహణ, కొత్త చట్టాలు తదితర విషయాలపై వివరించారు. మహిళలకు సంబంధించిన చట్టాలు, ఫోక్సో చట్టం, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సామాజిక మాధ్యమాల వినియోగం, సైబర్ క్రైమ్‌లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఒంగోలు రూరల్ సీఐ శేషగిరిరావు మాట్లాడుతూ బాలికలు తప్పనిసరిగా స్వీయ రక్షణ నైపుణ్యాలను అలవరుచుకోవాలని, ఎదుటివారి నుండి తమను తాము రక్షించుకునే విధానాలను నేర్చుకోవాలని సూచించారు. ప్రస్తుతం మనం టెక్నాలజీ యుగంలో ఉన్నందున సైబర్ భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. స్మార్ట్ మొబైల్ ఫోన్లను అవసరానికి మించి ఉపయోగించవద్దని, అనధికారిక యాప్స్ డౌన్‌లోడ్ చేయకూడదని, మొబైల్ ఫోన్లకు వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని తెలిపారు. మొబైల్ ఫోన్లను అధికంగా ఉపయోగించడం వల్ల సైబర్ నేరాలకు గురయ్యే అవకాశం ఉందని తెలియచేసారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన బాలికలందరూ మంచిగా చదువుకుని సమాజానికి, రాష్ట్రానికి, దేశానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని సూచించారు. పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయం, సహకారం అందుబాటులో ఉంటుందని పోలీస్ అధికారులు తెలిపారు. అదే విధంగా పలు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేసి పోలీసులు సహాయం పొందాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్ 181, పోలీస్ హెల్ప్ లైన్ 100/112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930, పోలీస్ కంట్రోల్ రూమ్ 9121102266 తెలియజేశారు.







# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా 8న మెగా కంటి వైద్య శిబిరం

## ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఏలూరి

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మార్చి 06)

చిన్నగంజాం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో ఈ నెల 8వ తేదీన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా దినోత్సవ వేడుకలను కూడా ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదుగా ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించనున్నారు. శిబిరంలో పాల్గొనే ప్రజలకు నిపుణులైన వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించనున్నారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్స అందించేలా చర్యలు తీసుకోనున్నారు. అదేవిధంగా మహిళల ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ, డిఆర్డిఏ సెర్ప్ సహకారంతో మహిళలకు స్వయం ఉపాధి రుణాలను సబ్సిడీపై అందజేయనున్నారు. కొంతమంది లబ్ధిదారులకు వాహనాలను కూడా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని స్థానిక నాయకులు పిలుపునిచ్చారు.

# బొత్స ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కదిరి



(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 06)

శాసన మండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఇటీవల అస్వస్థతకు గురై హైదరాబాద్ లో చికిత్స చేయుంచు కొని విజయవాడకు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు బొత్స నివాస గృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు, చెల్లుబోయిన వేణుగోపాల్, తదితరులు ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# ఊబకాయం పై 3వ రోజు అవుట్‌రీచ్ కార్యక్రమాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 06)

ప్రపంచ ఊబకాయం దినోత్సవం సందర్భంగా ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల, కమ్యూనిటీ మెడిసిన్ విభాగానికి చెందిన పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు 3వ రోజు అవుట్‌రీచ్ కార్యక్రమాలను నిర్వహించి, సమాజంలో ఊబకాయం నివారణ మరియు నియంత్రణపై అవగాహన కల్పించారు. మొదటి కార్యక్రమం ఉదయం క్విస్ కాలేజ్‌లో నిర్వహించబడింది. ఇందులో కమ్యూనిటీ మెడిసిన్ విభాగం పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు క్విస్ కాలేజ్ ఫార్మసీ విద్యార్థులకు ఊబకాయం ఆరోగ్య సమస్యగా ఎలా మారుతోందో మరియు దాని వల్ల కలిగే సమస్యలు అయిన మధుమేహం (డయాబెటిస్), రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, జీవన నాణ్యత తగ్గడం వంటి విషయాల గురించి వివరించారు. ఈ సమావేశంలో సమతుల ఆహారం, క్రమమైన శారీరక వ్యాయామం, యోగా, క్రీడలలో పాల్గొనడం వంటి ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరచుకుంటే భవిష్యత్తులో జీవనశైలి సంబంధిత వ్యాధులను నివారించవచ్చని విద్యార్థులకు సూచించారు. భోజన విరామం తరువాత మధ్యాహ్నం నగరం లోని సంతపేట లో ఉన్న సచివాలయం వార్డు నం. 21 ను సందర్శించి, అక్కడ మున్సిపల్ పారిసుధ్య కార్మికుల కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఊబకాయం దినోత్సవం యొక్క ప్రాముఖ్యత, ఊబకాయం వచ్చే కారణాలు, దాని వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, నివారణ చర్యల గురించి వివరించారు. సుమారు 110 మంది మున్సిపల్ పారిసుధ్య కార్మికులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఆరోగ్య పరీక్షల లో భాగంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి రక్తంలో చక్కెర పరీక్ష, రక్తపోటు కొలత, ఎత్తు, బరువు, బాడీ మాస్ ఇండెక్స్ అంచనా నిర్వహించారు. పరీక్షల ఫలితాల ఆధారంగా ప్రతి ఉద్యోగికి వ్యక్తిగతంగా ఆరోగ్య సలహాలు మరియు జీవనశైలి మార్పులపై అవగాహన కల్పించారు. తద్వారా వారు ఊబకాయం సంబంధిత సమస్యలను ఎలా నివారించవచ్చో తెలిపారు.




కార్యక్రమం చివరలో మున్సిపల్ కార్మికులతో ఫోకస్డ్ గ్రూప్ డిస్కషన్ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వారు తమ జీవనశైలి అలవాట్లు, ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించడంలో ఎదురయ్యే సవాళ్లు, వాటికి సాధ్యమైన పరిష్కారాలను పంచుకున్నారు. ఈ చర్చలో ఆరోగ్యకరమైన ఆహారం, క్రమమైన వ్యాయామం, ఒత్తిడి నియంత్రణ, తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా జీవన నాణ్యతను మెరుగుపరచుకోవడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాలు కమ్యూనిటీ మెడిసిన్ విభాగం, ప్రభుత్వ వైద్య కళాశాల, ఒంగోలు ఆధ్వర్యంలో ప్రొఫెసర్, హెచ్ఓడి డాక్టర్ బి శ్రీదేవి మార్గదర్శకత్వంలో నోడల్ ఆఫీసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి అశ్వన్, సోషియల్ సైన్సెస్ లెక్చరర్ ఎంవి రవి శంకర్, ఎంపిహెచ్ఈఓ టి వెంకటేశ్వర్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు డాక్టర్ ఎస్‌కె ఖాజా మొహిద్దీన్, డాక్టర్ కృపా సుమతి, డాక్టర్ రేష్మ, డాక్టర్ అరివుక్కరసు, డాక్టర్ సాయి ప్రత్యూష, డాక్టర్ సోని ప్రియాంక, డాక్టర్ సుదర్శన్, డాక్టర్ హెప్సిబా, డాక్టర్ హిమజాదేవి, డాక్టర్ ముబీనా, డాక్టర్ జయరాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఒంగోలు నగర మున్సిపల్ కమిషనర్, వారి సిబ్బంది కార్యక్రమం జయప్రదం కోసం సహకరించారు. ఈ కార్యక్రమాలు సమాజంలో ఆరోగ్య అవగాహన పెంపొందించడానికి, ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవడానికి ఉపయోగపడతాయని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గద్దల అశ్వన్ తెలిపారు.

# పాఠశాల విద్యార్థులకు అల్పాహారం వితరణ






(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, మార్చి 06)

మండలంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహమ్మదాపురం నందు శుక్రవారం శ్రీ సత్యసాయి సేవా సంస్థ వారు పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ఈ సంస్థ వారు పాఠశాల విద్యార్థులకు పది రోజుల పాటు అల్పాహారం అందజేయనున్నారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి సేవా సంస్థ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణను అలవరుచుకొని , నైతిక విలువలను పెంపొందించుకోవాలని, ఉన్నత మార్గంలో ప్రయాణించాలని ఉపదేశించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని, చక్కగా చదువుకొని, పదవ తరగతి పరీక్షలలో ఉన్నత ఫలితాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థ సభ్యులు ఈర్ల వెంకటేశ్వర్లు, బిక్షం, వెంకటరెడ్డి, సతీష్ కుమార్, సురేష్ బాబు, సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్సీలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలి

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య







(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 06)

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఖాళీగా ఉన్న అన్ని ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య అన్నారు.ఈ సందర్భంగా కనిగిరిలోనీ సుందరయ్య భవన్లో శుక్రవారం డివైఎఫ్ఐ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కె.వి పిచ్చయ్య మాట్లాడుతూ గతంలో కూడా ఎస్ జి టి ఉపాధ్యాయ పోస్టులు దాదాపు 900 వరకు ఖాళీగా ఉంటే కేవలం 120 పోస్టులు మాత్రమే విడుదల చేశారని ఖాళీ పోస్టుల్ని భర్తీ చేయకుండా నిరుద్యోగుల్ని ప్రభుత్వం మరియు ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారులు మోసం చేస్తున్నారని ఉమ్మడి జిల్లాలో నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నారని ఉగాదికి ప్రకటించే జాబు నోటిఫికేషన్ లో జిల్లాలో దాదాపు 1000 పోస్టులు దాకా ఖాళీగా ఉన్నాయని వీటన్నిటిని వచ్చే డీఎస్సీలో భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఏ పోస్టులు కూడా భర్తీ చేయాలన్నారు. లేకపోతే నిరుద్యోగులతో కలిసి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు పి నరేంద్ర, షేక్ నెహమ్మత్, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినుల కోసం ఓపెన్ హౌస్





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 06)

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్కాపురం జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో విద్యార్థినుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో మహిళల భద్రతకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా మార్కాపురం టౌన్, రూరల్, త్రిపురాంతకం, వెలిగండ్ల, కనిగిరి, టి.వి.పల్లి, పలు పోలీస్ స్టేషన్‌లలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని సందర్శించిన విద్యార్థినిలకు పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే విధులు, మహిళా సహాయ కేంద్రం సేవలు, పోలీసుల పనితీరు, వారు ఉపయోగించే పరికరాలు, పలు రికార్డుల నిర్వహణ, కొత్త చట్టాలు తదితర విషయాలపై వివరించారు. మహిళలకు సంబంధించిన చట్టాలు, ఫోక్సో చట్టం, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్,



గుడ్ టచ్‌బ్యాడ్ టచ్, సామాజిక మాధ్యమాల వినియోగం, సైబర్ క్రైమ్‌లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మార్కాపురం సిఐ సుబ్బారావు మాట్లాడుతూ బాలికలు తప్పనిసరిగా స్వీయ రక్షణ నైపుణ్యాలను అలవరుచుకోవాలని, ఎదుటివారి నుండి తమను తాము రక్షించుకునే విధానాలను నేర్చుకోవాలని సూచించారు. ప్రస్తుతం మనం టెక్నాలజీ యుగంలో ఉన్నందున సైబర్ భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. స్మార్ట్ మొబైల్ ఫోన్లను అవసరానికి మించి ఉపయోగించవద్దని, అనధికారిక యాప్స్ డౌన్‌లోడ్ చేయకూడదని, మొబైల్ ఫోన్లకు వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని తెలిపారు. మొబైల్ ఫోన్లను అధికంగా ఉపయోగించడం వల్ల సైబర్ నేరాలకు గురయ్యే అవకాశం ఉందని తెలియచేసారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాలికలందరూ మంచిగా చదువుకుని సమాజానికి, రాష్ట్రానికి, దేశానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని సూచించారు. పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయం, సహకారం అందుబాటులో ఉంటుందని పోలీస్ అధికారులు తెలిపారు. అదే విధంగా పలు పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేసి పోలీసులు సహాయం పొందాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్ 181, పోలీస్ హెల్ప్ లైన్ 100/112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930, పోలీస్ కంట్రోల్ రూమ్ 9121102266 తెలియజేశారు.

# అల్లు వారి వివాహ వేడుకలో మంత్రి కొలుసు, కదిరి కుటుంబ సభ్యులు






(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 06)

కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు సోదరి అల్లు తనూజ, శ్రీనివాస్ కుమారుడు అల్లు గిరి వెంకటేష్, తేజస్వీల వివాహ వేడుక బుధవారం రాత్రి విజయవాడలో వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి, మాజీ యంపి బొత్స ఝాన్సీ, కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు, ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వరరావు, బోడె ప్రసాద్, వర్ల కుమార్ రాజా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కదిరి ప్రకాశ్‌రావు, కదిరి పార్ధసారధి, కదిరి బాలకృష్ణ, ఆప్టా వ్యవస్థాపక అధ్యక్షులు చందు శ్రీనివాస్, రక్షిత ఫార్మసి కంపెనీ అధినేత చందన రామేశ్వరరావు, సుంకరి వెంకటాద్రి, కదిరి పిచ్చయ్య, కదిరి రమణయ్య, కదిరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మాతృ వందన యోజన తల్లి బిడ్డలకు ఆలంబన




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 06)

పొన్నలూరు ,మార్చి 6: మండలంలోని మాలపాడు గ్రామంలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రిజ్వాన ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మాతృ వందన యోజన కార్యక్రమం నిర్వహించారు. రిజ్వానా మాట్లాడుతూ నిరుపేదలు ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్న కుటుంబాల్లో ప్రసవం తర్వాత బిడ్డలకు సరైన పోషకాహారం అందించలేక ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యలు అధిగమించటానికి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మాతృ వందన యోజన అమలు చేస్తుందని తెలిపారు. తెల్ల కార్డు దారులందరూ అర్హులే రిజిస్ట్రేషన్ అనంతరం లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి ఉష, అంగనవాడి టీచర్లు, సిరిగిరి గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా జార్జి అటానమస్ కళాశాలలో 20వ జాతీయ టెక్నో కల్చరల్ ఫెస్ట్




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 06)

డాక్టర్ శామ్యూల్ జార్జి అటానమ స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం 20వ జాతీయ టెక్నో కల్చరల్ ఫెస్ట్ 2026 అట్టహాసంగా ప్రారంభమైంది. రెండు రోజుల ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని జేఎన్టీయూ యూనివర్సిటీ ఇంకూబేషన్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ మూర్తి, మాజీ మంత్రి, కళాశాల సాంకేతిక సలహాదారు డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ ఖాసిం ప్రారంభ ఉపన్యాసం చేశారు. టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మానవ జీవితంలో అంతర్భాగం అయిపోయిందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిజ్ఞానం లేకపోతే ప్రస్తుత ప్రపంచంలో జీవితాన్ని కొనసాగించడం కష్టమవుతుందని, విద్య, వైద్య, సాంకేతిక రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రస్థానం కొనసాగుతుందన్నారు. కనుక ప్రతి ఒక్కరు ఈ యొక్క సాంకేతికతను పునికిపుచ్చుకొని వినియోగించుకోవలసిన అవసరం ఉందన్నారు. ముఖ్య అతిధి డాక్టర్ మూర్తి తమ కి నోటు అడ్రస్‌లో జెనరేటివ్ ఏ1 ఇప్పుడు జీవిత ప్రతి అడుగులో ఉందని, విద్యార్థులు కోడింగ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, అండర్‌స్టాండింగ్ స్కిల్స్‌ను అలవరచుకోవాలన్నారు. మల్టిపుల్ స్కిల్స్ తప్పనిసరి అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రతి ఇంజనీరింగ్ విభాగంలో కూడా ఉపయోగమేనని అన్నారు. విద్యార్థులు వాటి యొక్క రంగాలలో అప్లికేషన్స్ ని తెలుసుకొని వినియోగించుకోవాల్సిన అవసరత ఉందన్నారు. అనంతరం ఎమర్జి 2026 సావనీర్ విడుదల చేశారు. ఈ సదస్సుకు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ జడ్జిగా డాక్టర్ ఎంవి నారాయణ, గురునానక్ ఇంజనీరింగ్ కాలేజ్, ఈసీఈ జడ్జిగా డాక్టర్ పూర్ణయ్య, లక్కిరెడ్డి బాల్రెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల, మెకానికల్ జడ్జిగా డాక్టర్ పిచ్చయ్య, రైస్ కృష్ణ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఒంగోలు, సివిల్ ఇంజనీరింగ్ జడ్జిగా డాక్టర్ కె కార్తీక్ బాబు, రైస్ కృష్ణ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఒంగోలు, ఎలక్ట్రికల్ జడ్జిగా డాక్టర్ వై రవిశంకర్, క్విస్ ఇంజనీరింగ్ కాలేజ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎమర్జి కన్వీనర్ డాక్టర్ సాధు నాయక్ రిపోర్టును అందించగా మరొక కన్వీనర్ ప్రొఫెసర్ వై వి ఆది సత్యనారాయణ వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజబాబు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ మస్తానయ్య, డీన్ అడ్మిషన్స్ డాక్టర్ డేనియల్, వివిధ విభాగాతిపతులు, వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులు, ఎస్‌జిఐటిఎస్‌లు పాల్గొన్నారు.

# సొంతంగా మందులు వాడటం ప్రమాదకరం

## మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి



(షణ్ముఖ వెలుగు, గోపవరం, మార్చి 06)

బద్వేల్ మండలంలోని పాపిరెడ్డి పల్లెలో 'ఫ్రైడే డ్రైడే' కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి మాట్లాడుతూ వైద్యుల సలహా లేకుండా సొంతంగా మందులు తీసుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. కార్యక్రమంలో భాగంగా ఫీవర్, లార్వా సర్వే నిర్వహించి, ఇంటింటి పరిశీలన చేశారు. లార్వా ఉన్నచోట నీటిని తొలగించి, తొట్లు, డ్రములు, కూలర్లు, ఫ్రిజ్ ట్రేలు శుభ్రంగా ఉంచాలని ప్రజలకు సూచించారు. దోమల నివారణపై అవగాహన కల్పిస్తూ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, తాగునీటిని కాచి వడగట్టి తాగడం ఆరోగ్యానికి మంచిదని నరసింహారెడ్డి తెలిపారు. ప్రజలకు 104, 108 సేవలు, గ్రామ ఆరోగ్య కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన చోట మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, ఏఎన్ఎంలు వాణి, మహాలక్ష్మి, వైద్య సిబ్బంది వెంకటలక్ష్మి, కామాక్షి పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఫార్మసీ ఎడ్యుకేషన్ డే, వరల్డ్ ఒబేసిటీ డే పై అవగాహన కార్యక్రమాలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 06)**




స్థానిక వెంగముక్కపాలెం నందు గల క్విస్ ఫార్మసీ కాలేజ్ నందు ఒబేసిటీ పై, ఫార్మా అన్వేషణ్ పై అవగాహనా వరల్డ్ ఓబేసిటీ డే సందర్భంగా గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ఒంగోలులోని కమ్యూనిటీ మెడిసిన్ విభాగం పీజీ విద్యార్థులు 2వ రోజు కమ్యూనిటీ అవుటిచ్ కార్యక్రమాలను నిర్వహించి, ఒబేసిటీ (అధిక బరువు), దాని నివారణపై క్విస్ కాలేజీ అఫ్ ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగం పీజీ విద్యార్థులు ఉత్సాహభరితమైన ఫ్లాష్ మాబ్ ప్రదర్శన ద్వారా విద్యార్థుల దృష్టిని ఆకర్షించారు. ఊబకాయం పై అవగాహన కల్పించే పాటకు సంబంధించిన లిరిక్స్ కూడా పీజీ విద్యార్థులే రచించి, ఆరోగ్యకరమైన జీవన విధానం మరియు ఒబేసిటీ నివారణపై సందేశాలను అందించేలా ప్రదర్శించారు. ఫ్లాష్ మాబ్ అనంతరం, ఒబేసిటీకి 'కారణాలు, దాని వల్ల కలిగే సమస్యలను వివరిస్తూ విద్యార్థులు ఒక రోల్ ప్లే ప్రదర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్నావారికి వ్యక్తిగతంగా కౌన్సెలింగ్ అందించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం, ఒబేసిటీని నివారించుకోవడం గురించి ప్రత్యేక సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాలు కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ అండ్ హెడ్ డాక్టర్ బి శ్రీదేవి మార్గదర్శకత్వంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గద్దల అశ్విన్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో పిజీ చదువుచున్న డాక్టర్ సోనీ ప్రియాంక, డాక్టర్ హెప్సీబా, డాక్టర్ కృపా సుమతి, డాక్టర్ సాయి ప్రత్యూష, డాక్టర్ రేష్మ, డాక్టర్ ఆర్విక్ కర్స్, డాక్టర్ ఖాజా మొహిద్దిన్, డాక్టర్ సుదర్శన్, డాక్టర్ జయరాం, క్విస్ ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం కిశోర్‌బాబు, డాక్టర్ బి రేవతి, ఎన్ఎస్ఎస్ దానమూర్తి పర్యవేక్షించారు. అనంతరం ఫార్మసీ విద్య దినోత్సవంగా జరుపుకునే ఫార్మా అన్వేషణ్‌ను సెమినార్ హాల్‌లో ఫార్మసీ నిర్వహించారు. దీనిని ఫార్మసీ పితామహుడు ప్రాఫ్ జన్మదినోత్సవంగా జరుపుకుంటారు. ముఖ్య అతిథి విష్ణుర్తి, క్లినికల్ సిస్టమ్స్ ఆప్టిమైజేషన్ అసోసియేట్ డైరెక్టర్, థర్మో ఫిషర్ సైంటిఫిక్. స్పీకర్ ఫార్మా నిబంధనలు మరియు కొత్త ఔషధ ఆవిష్కరణ గురించి మరియు విద్యార్థులు కొత్త విషయాలను నేర్చుకోవడానికి ఎలా ఉత్సాహంగా ఉండాలో హైలైట్ చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి కిషోర్ బాబు కూడా ఫార్మా అన్వేషణ్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

## వైస్ ఎంపీపీ గుండారెడ్డిని పరామర్శించిన వైసీపీ యువ నాయకులు



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 06)**

మండలంలోని గొబ్బూరు గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి గాయాలైనవి ఈ నేపథ్యంలో గుంటూరు జిల్లా నరసరావుపేట ప్రవేటు వైద్యశాలలో చికిత్స తీసుకుంటున్న నేపథ్యంలో ఈ విషయాన్ని తెలుసుకొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ యువజన విభాగ కార్యదర్శి ఏరువ శేషసేనారెడ్డి, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు వెన్న శివకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు సర్పంచ్ ఆవులయ్య యాదవ్, సర్పంచ్ రామాంజనేయరెడ్డి, వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. వెంకటేశ్వర్‌రెడ్డి గత మూడు, నాలుగు రోజుల క్రితం దేవరాజుగట్టును ద్విచక్ర వాహనం పై ఇంటికి వెళుతున్న నేపథ్యంలో ప్రమాదవశాత్తుతో జారి పడటంతో స్వల్ప గాయాలైనట్లు వారు తెలిపారు. వారికి ధైర్యం చెప్పి త్వరగా కోరుకునే విధంగా వైద్యం అందించాలని వైద్య సిబ్బందితో మాట్లాడినట్లు వాళ్ళు తెలిపారు.

## మహిళల హక్కుల పరిరక్షణ కోసం విశాల పోరాటాలకు సిద్ధం కావాలి

### ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 06)**



మహిళల హక్కుల పరిరక్షణ కోసం విశాల పోరాటాలకు సిద్ధంకావాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మహిళలకు పిలుపుఇచ్చారు. శుక్రవారం ఐద్వా, సిఐటియు, యస్,యఫ్.ఐ, డివైయఫ్‌వై ఆధ్వర్యంలో ఒంగోలు నగర ఐద్వా కార్యదర్శి జి.ఆదిలక్ష్మి అధ్యక్షతన సిఐటియు ఆఫీసులో అంతర్జాతీయ మహిళాధినోత్సవం జరిపారు. ఈ సంధర్భంగా రమాదేవి మాట్లాడుతూ రోజు రోజుకి మహిళల హక్కులు హరించివేరబడుతున్నాయన్నారు. ఆర్ధిక సమానత్వం లేకుండా మహిళలా సమానత్వంకి అర్ధంలేదన్నారు. ప్రభుత్వ విధానాలు మహిళలకు ఉన్న ఉపాధిని దెబ్బతీస్తున్నారన్నారు. మహిళలు ఎక్కువగా పనిచేస్తున్న షాపింగ్ మాల్స్, హాస్పటల్స్, ప్రవేట్ విధ్యాసంస్థలలో అతితక్కువ వేతనాలకు పనిచేయాల్సి వస్తుందన్నారు. పనిప్రదేశాలలో మహిళలకు కనీససౌకర్యాలు కల్పించటంలేదన్నారు. మహిళల ఉపాధికి బధ్రత కల్పించాలన్నారు. సిఐటియు నాయకురాలు, శ్రామిక మహిళా జిల్లా నాయకురాలు జి సుజాత మాట్లాడుతూ మహిళలు పనిప్రదేశాలలో వేదింపులకు గురౌతున్నారన్నారు. ఒకే పని చేస్తున్న స్త్రీ, పురుషులకు సమానవేతనాలు అమలుకావటంలేదన్నారు. సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం రమేష్ మాట్లాడుతూ పురుషాధిక్య బావజాలం మహిళలను రెండోతరగతి పౌరులుగా బావిస్తుందన్నారు. ఉధ్యోగబద్రత లేని రంగాలలో మహిళలు పనిచేస్థున్నారన్నారు. మహిళల శ్రమకు తగ్గ ఫలితం దక్కటంలేదన్నారు. విలువలేని ఇంటిపని బారం అంతా మహిళలపై పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు బి గోవిందమ్మ, బి రాజ్యలక్ష్మి, యన్ మాలతి, యస్‌కె నాగూర్, బి రంగమ్మ, జి నాగేశ్వరమ్మ, మున్సిపల్ యూనియన్ నగర కార్యదర్శి టి విజయమ్మ, సిఐటియు జిల్లాకార్యదర్శి జి రమేష్, నగర నాయకులు యస్‌డి హుస్సేన్‌లు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే లక్ష్యంతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 06)**

జల్ జీవన్ మిషన్ (హర్ ఘర్ జల్) పథకం ద్వారా మార్కాపురం జిల్లాలోని ప్రకాశం పశ్చిమ ప్రాంతానికి రూ.1290 కోట్ల వ్యయంతో అమలు అవుతున్న త్రాగునీటి సరఫరా ప్రాజెక్ట్‌లో భాగంగా లిదోర్నాల మండలం, చింతల అగ్రహారం గ్రామంలో రూ.14 లక్షల వ్యయంతో నిర్మించబడనున్న ఓవర్ హెడ్ ట్యాంక్‌కు యర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ఇటీవల జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో చింతల అగ్రహారం ఎస్సీ పాలెం గ్రామస్తులు త్రాగునీటి సమస్యను వివరించి బోరు మంజూరు చేయాలని కోరగా, వెంటనే స్పందించిన గూడూరి ఎరిక్షన్ బాబు ఆ ఎస్సీ పాలెంకు బోరు మంజూరు చేసి, శుక్రవారం బోరు ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల డెవలప్మెంట్ అధికారి, ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ, ఏఈ, దోర్నాల మండల టిడిపి అధ్యక్షులు షేక్ మాబు, మండల సీనియర్ నాయకులు, చింతల అగ్రహారం గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన

### మలబార్ గోల్డ్ డైమండ్స్ నందు నేటి నుండి 15 మార్చి వరకు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 06)**

ఒంగోలు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో శుక్రవారం "అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన" నిర్వహించారు. ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు, జాతి రత్నాభరణాలను ప్రదర్శించారు. ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో, అంతులేని హుందాతనంతో కూడినవి. నగిషీ చెక్కిన ప్రతీ ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తోంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఈ అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనని ముఖ్య అతిధులు డైమండ్స్ టీం మెంబెర్స్, ఉన్నత అధికారులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ప్రారంభించారు. అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం "మైన్" ధ్రువీకరించబడిన వజ్రాభరణాలు, వివాహ, పార్టీ సంబరాల కోసం, "ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, "ప్రెష్యా" జాతిరత్నాభరణాల సముదాయం, "ఎత్నిక్స్" హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు, "డివైన్" భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేస్తే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం "స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చారు. ఈ ప్రదర్శన ఒంగోలులో 6 మార్చి నుండి 15 మార్చి 2026 వరకు నిర్వహించబడుతుంది నిర్వాహకులు తెలిపారు.

## మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### జేసీ పులి శ్రీనివాసులు





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 06)**

ఈ నెల 8వ తేదీన జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. ఈ వేడుకలపై స్థానిక కలెక్టరేట్లో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3 వేల మందితో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. దానికి అనుగుణంగా మెప్మా, ఐసిడిఎస్ శాఖల సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర పథకాలు ప్రతిబింభించే విధంగా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో వేడుకలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. వేడుకలు హాజరయ్యే వారికి మంచినీరు, భోజన వసతి వంటి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి ప్రభాకర్, డిఎంహెచ్ఓ టి వాణిశ్రీ, ఐసిడిఎస్ ఇంచార్జి పిడి పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.